పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# నిరసనలకు నిలయంగా 'సచివాలయం'

## మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ



**హైదరాబాద్ పెన్ పవర్:** పరిపాలనకు కేంద్రంగా ఉండాల్సిన రాష్ట్ర సచివాలయం... కాంగ్రెస్ పాలనలో నిరసనల అడ్డాగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు విమర్శించారు. సచివాలయంలో రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగిన ఘటనపై సోమవారం ఆయనొక ప్రకటనలో స్పందించారు. 'ఏళ్ల తరబడి బిల్లులు పెండింగ్‌లో పెట్టి... ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకోకుండా ఇంకెంత కాలం తప్పించుకు తిరుగుతారు? బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ... చిన్న కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగుల బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం దారుణం. కమీషన్లు ఇవ్వలేదనే కారణంతోనే వారి బిల్లులు ఆపుతున్నారా? రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు విడుదల చేస్తామని మే నెలలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ నీటి మూటలేనా? ఇదేనా ప్రజాపాలన? ఇప్పటికైనా రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు బకాయిలను వెంటనే చెల్లించాలి' అని డిమాండ్ చేశారు.

# కేటీఆర్ సహా నలుగురి పాస్‌పోర్టుల తాత్కాలిక జప్తునకు ఆదేశం

- రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయానికి అనిశా న్యాయస్థానం లేఖ
- ఫార్ములా-ఈ కేసులో కీలక పరిణామం



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన 'ఫార్ములా–ఈ రేస్' కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తోపాటు మరో ముగ్గురి పాస్‌పోర్టు ఇంపౌండ్(తాత్కాలిక జప్తు) చేయాలంటూ అవినీతి నిరోధక శాఖ(అనిశా) అధికారులు ఇటీవల న్యాయస్థానాన్ని కోరారు. ఈ మేరకు అనిశా న్యాయస్థానం హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయాన్ని(ఆర్పీవో) ఆదేశిస్తూ లేఖ రాసింది. కేటీఆర్‌తోపాటు మిగతా వారి పాస్‌పోర్టు ఇంపౌండ్ చేసే పక్షంలో ఫార్ములా–ఈ కేసు మరోమారు చర్చనీయాంశంగా మారనుంది.

**ఇదీ నేపథ్యం**

గత భారాస ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా–ఈ రేసులో అక్రమాలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా రూ.55 కోట్ల ప్రభుత్వ నిధులు బదిలీ అయ్యాయన్న ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం అనిశా విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. దర్యాప్తులో భాగంగా అధికారులు అప్పటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌తోపాటు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన అర్వింద్‌కుమార్, అప్పటి హెచ్ఎండీఏ

- మిగతా 5లో...





# నీరు అడుగంటితే..! మానవ మనుగడ భారమే..!

## ఇంట్లో బోరు వేస్తున్నారా..? అయితే ఇంకుడు గుంత ఉండాల్సిందే..!

- సామాజిక వేత్త, పర్యావరణ ప్రేమికుడు కోలా రవిందర్ ముదిరాజ్ విజ్ఞప్తి..
- ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఉంటేనే బోరుకు అనుమతివ్వాలి..!
- భూగర్భ జలాల పరిరక్షణకు కఠిన నిబంధనలు లేకపోతే అధోగతే..!
- కుత్బుల్లాపూర్ తహసీల్దార్‌కు సామాజిక కార్యకర్త వినతిపత్రం..

భూగర్భ జలాల విచ్చలవిడి వినియోగం, వర్షపు నీటి సంరక్షణపై నిర్లక్ష్యం కొనసాగితే..! రానున్న రోజుల్లో నీటి సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.. నేడు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయడం చిన్న బాధ్యతగా కనిపించినా..!రేపటి తరాలకు అది జీవనాధారంగా మారనుంది. ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించాల్సిన సమయంలో.. బోర్లతో భూగర్భ జలాలను తోడేస్తూ, వర్షపు నీటిని వృథాగా కాలువల్లోకి పంపితే భవిష్యత్‌లో వేల అడుగుల లోతుకు వెళ్లినా నీరు దొరకని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది.. ట్యాంకర్లపై ఆధారపడే దుస్థితి వచ్చినప్పుడు డబ్బు ఉన్నా నీరు లభిస్తుందన్న గ్యారంటీ ఉండదు.. అందుకే బోరు వేయాలంటే ఇంకుడు గుంత తప్పనిసరి చేయడం, కొత్త నిర్మాణాలు--లేఅవుట్లలో వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, అక్రమ బోర్లపై ప్రత్యేక నిఘా పెట్టడం అత్యవసరం.. నీటి సంక్షోభం వచ్చిన తర్వాత పరిష్కారాల కోసం పరుగులు తీయడం కంటే.. నీరు ఉన్నప్పుడే మేల్కొని ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టడమే బాధ్యతగా తీసుకోవాలని సామాజిక వేత్త, పర్యావరణ ప్రేమికుడు, కోలా రవిందర్ ముదిరాజ్ కోరారు..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 28:

-4లో



కుత్బుల్లాపూర్ తహశీల్దార్ బైరెడ్డి రాజేష్‌కు వినతిపత్రం అందజేసిన రవిందర్..





# సైమన్ గో బ్యాక్‌లా..

# 'సర్' గోబ్యాక్

- దేశమంతా ఒక్కటై తిరుగుబాటు చేయడం ఖాయం
- 20 కోట్ల ఓట్లను తొలగించాలన్నది మోదీ లక్ష్యం
- మైనార్టీలను అణచివేసిన ప్రతిచోటా విప్లవం వస్తుంది
- ఏబీవీపీ కార్యకర్తగా డీలిమిటేషన్ వద్దని చెబుతున్నా..
- సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక



దేశవ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలకు డిమాండ్ పెరిగింది కనుక అమలు చేసి తీరాల్సిందే. మోదీ ఇదివరకు గ్యారంటీలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు. తర్వాత ఆయనే మోదీ గ్యారంటీ పేరుతో ప్రచారం చేయడం మొదలుపెట్టారు. హామీల విషయంలో సవరణలు చేయాలనుకుంటే.. ఇచ్చిన హామీల్లో 90% అమలు చేయకపోతే తర్వాత ఎన్నికల్లో పోటీకి ఆ రాజకీయపార్టీపై అనర్హత వేటు వేయాలి. అప్పుడే పథకాల అమలుకు సంబంధించిన ఆర్థిక ప్రణాళికలు కచ్చితంగా తయారు చేసుకుంటారు.

- మిగతా 5లో...

**నాకు కాంగ్రెస్ అన్నీ ఇచ్చింది..**

2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అక్కడి రాజకీయాలు కేసీఆర్-రేవంత్‌రెడ్డి మధ్యే అన్నట్లుగా సాగాయి. అందుకే కేసీఆర్ నన్ను పదేపదే జైలుకు పంపారు.. నేను అసెంబ్లీ కంటే జైలుకే ఎక్కువ వెళ్లాల్సి వచ్చింది. 70 ఏళ్ల తర్వాత తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సేవ చేయాలన్న ఉద్దేశంతోనే ఇందులోకి వచ్చాను. బయటి నుంచి వచ్చినప్పటికీ అయిదేళ్లలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పీసీసీ ప్రెసిడెంట్, ఎంపీ, ముఖ్యమంత్రి కాగలిగాను. నాకు కాంగ్రెస్ అన్నీ ఇచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డి

# ఆయిల్‌పామ్ 2 లక్షల ఎకరాలు సాగు కావాల్సిందే



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ఎట్టిపరిస్థితుల్లోనూ ఏడాది కాలంలో రెండు లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆయిల్‌ఫెడ్, ఉద్యానశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులకు అన్నివిధాలా ఆసరాగా ఉండాలన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయిల్‌ఫెడ్ రాష్ట్ర కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో పరిపాలక విభాగానికి చెందిన కొంతమంది అధికారులు, సిబ్బంది విధులకు హాజరుకాలేదు. దీనిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలకు ఆదేశించారు. అనంతరం ఆయన ఆయిల్‌పామ్‌పై సమీక్ష నిర్వహించారు. "పెండింగ్‌లో ఉన్న డ్రిప్ దరఖాస్తులను వెంటనే మంజూరు చేయాలి. పనితీరు సరిగా లేకపోతే కంపెనీలకు కేటాయించిన జిల్లాలు రద్దు చేస్తాం. మూడు కర్మాగారాలు పూర్తిస్థాయిలో పనిచేయాలి. నిర్మాణంలో ఉన్న 6 కర్మాగారాల పనులు త్వరితగతిన పూర్తిచేసి, వచ్చే ఏడాది అందుబాటులోకి తేవాలి. రైతుల నుంచి గెలల సేకరణలో సమగ్ర ఆడిట్ నిర్వహించాలి. ఆయిల్‌ఫెడ్‌లో అవసరమైన సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటాం. ఉద్యానశాఖలో ఖాళీలను భర్తీ చేస్తాం" అని తుమ్మల తెలిపారు.

# నైపుణ్య మానవ వనరుల చిరునామాగా హైదరాబాద్





**హైదరాబాద్ పెన్ పవర్:** నైపుణ్యం కలిగిన మానవ వనరులకు హైదరాబాద్ చిరునామాగా నిలుస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. టీ హబ్, స్కిల్ యూనివర్సిటీ, టాస్క్ వంటి సంస్థల ద్వారా స్థానిక యువతకు అత్యుత్తమ శిక్షణ అందుబాటులో ఉందని, ఐటీ కంపెనీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇక్కడి మానవ వనరులను నేరుగా ఉపయోగించుకోవచ్చన్నారు. మాదాపూర్‌లోని రహేజా మైండ్‌స్పేస్ ఐటీ పార్కులో ప్రముఖ బీటూబీ క్యాష్ జనరేషన్ ప్లాట్‌ఫారం 'బిల్టస్ట్' నూతనంగా ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబులిటీ సెంటర్ (జీసీసీ)ను సోమవారం మంత్రి ప్రారంభించి మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల ఏర్పాటుకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా ఎంచుకుంటున్నాయన్నారు. గత ఏడాది 75కు పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, ఇది దేశంలోనే అత్యధికం అన్నారు. హైదరాబాద్‌లో ఏఐ ఫస్ట్ జీసీసీ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన బిల్టస్ట్‌కు ప్రభుత్వం అన్నిరకాలుగా అండగా ఉంటుందన్నారు. బిల్టస్ట్ సీఈవో గ్రాంట్ హల్లోరన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ సహకారం, అద్భుతమైన మౌలిక వసతుల కారణంగానే హైదరాబాద్‌ను ఎంచుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బిల్టస్ట్ ఇండియా జీసీసీ హెడ్ ఫర్హాద్ హెచ్.బారియా తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షా దృష్టికి 22ఏ అంశం

**హైదరాబాద్ పెన్ పవర్:** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం ఇక్కడ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని తెలిపారు. పేదలు, రైతుల భూములను.. ప్రభుత్వం '22ఏ' నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలపై అసెంబ్లీ, ప్రజాక్షేత్రంలో భాజపా చేపడుతున్న నిరసన కార్యక్రమాలు, పోరాటాల గురించి అమిత్ షాకు వివరించారు. దానం నాగేందర్‌పై అనర్హతతో ఖైరతాబాద్‌లో రాబోయే ఉప ఎన్నికపైనా చర్చించారు.



- కుత్బుల్లాపూర్ మండలంలో ఈ కఠిన నిబంధన అమలు చేయాలని విజ్ఞప్తి..
- బోరు భావికి ముందు.. ఇంకుడు గుంత ఏర్పాటు తప్పనిసరి..!
- భూగర్భ జలాలను తోడేస్తే..భవిష్యత్తులో నీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదం..!
- ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించాలని సూచనలు..!
- అక్రమ బోర్లపై అధికారుల నిఘా పెంచాలి: ఎమ్మార్వోకు రవిందర్ విజ్ఞప్తి..!
- కొత్త లేఅవుట్లలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ తప్పనిసరి చేయాలని సూచన..!
- ఇంకుడు గుంతలుంటేనే ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలకు అర్హత..!
- నీరు ఉన్నప్పుడే మేల్కొంటే.. నీటి ఎద్దడి ముప్పును నివారించవచ్చు..!






# నీరు అడుగంటితే..! మానవ మనుగడ భారమే..!

## ఇంట్లో బోరు వేస్తున్నారా..? అయితే ఇంకుడు గుంత ఉండాల్సిందే..!

- సామాజిక వేత్త, పర్యావరణ ప్రేమికుడు కోలా రవిందర్ ముదిరాజ్ విజ్ఞప్తి..
- ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఉంటేనే బోరుకు అనుమతివ్వాలి..!
- భూగర్భ జలాల పరిరక్షణకు కఠిన నిబంధనలు లేకపోతే అదోగతే..!
- కుత్బుల్లాపూర్ తహసీల్దార్‌కు సామాజిక కార్యకర్త వినతిపత్రం..

భూగర్భ జలాల విచ్చలవిడి వినియోగం, వర్షపు నీటి సంరక్షణపై నిర్లక్ష్యం కొనసాగితే..! రానున్న రోజుల్లో నీటి సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.. నేడు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయడం చిన్న బాధ్యతగా కనిపించినా..!రేపటి తరాలకు అది జీవనాధారంగా మారనుంది. ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించాల్సిన సమయంలో.. బోర్లతో భూగర్భ జలాలను తోడేస్తూ, వర్షపు నీటిని వృథాగా కాలువల్లోకి పంపితే భవిష్యత్‌లో వేల అడుగుల లోతుకు వెళ్లినా నీరు దొరకని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది.. ట్యాంకర్లపై ఆధారపడే దుస్థితి వచ్చినప్పుడు డబ్బు ఉన్నా నీరు లభిస్తుందన్న గ్యారంటీ ఉండదు.. అందుకే బోరు వేయాలంటే ఇంకుడు గుంత తప్పనిసరి చేయడం, కొత్త నిర్మాణాలు--లేఅవుట్లలో వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, అక్రమ బోర్లపై ప్రత్యేక నిఘా పెట్టడం అత్యవసరం.. నీటి సంక్షోభం వచ్చిన తర్వాత పరిష్కారాల కోసం పరుగులు తీయడం కంటే.. నీరు ఉన్నప్పుడే మేల్కొని ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టడమే బాధ్యతగా తీసుకోవాలని సామాజిక వేత్త, పర్యావరణ ప్రేమికుడు, కోలా రవిందర్ ముదిరాజ్ కోరారు..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 28:

మహానగర పరిధిలో భూగర్భ జలాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో.. విచ్చలవిడిగా బోర్లు వేయడం, భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటి పోతున్నాయని పర్యావరణ ప్రేమికుడు, సామాజిక కార్యకర్త కోలా రవిందర్ ముదిరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు.. భవిష్యత్‌లో నీటి సంక్షోభం తలెత్తకుండా ఇప్పటి నుంచే అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.. ఈ మేరకు కుత్బుల్లాపూర్ తహసీల్దార్ బైరెడ్డి రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా సామాజిక, పర్యావరణ కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి యజమాని తన ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంత ఏర్పాటు చేసిన తర్వాతే..! బోరు వేయడానికి అనుమతి ఇచ్చేలా నిబంధనలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించే వ్యవస్థ లేకుండా బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి పెరుగుతుందని పేర్కొన్నారు..



కుత్బుల్లాపూర్ తహశీల్దార్ బైరెడ్డి రాజేష్‌కు వినతిపత్రం అందజేసిన రవిందర్..

### అక్రమ బోర్లపై అధికారులు.. నిఘా పెట్టాలి..

అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన బోర్లను గుర్తించి వాటి యజమానులకు రెవెన్యూ, సంబంధిత నీటి విభాగాల అధికారులు నోటీసులు జారీ చేయాలని కోరారు. భూగర్భ జలాల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందించి, సంబంధిత బోరు యజమానులకు నోటీసులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రవిందర్ ముదిరాజ్ తెలిపారు..

### కొత్త లేఅవుట్లలోనూ వర్షపు నీటి సంరక్షణకు చర్యలు..

కొత్త లేఅవుట్లు, హెచ్ఎండీఏ, డీపీ లేఅవుట్లలో వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కార్యకర్తలు సూచించారు.. ప్రతి లేఅవుట్‌లో వర్షపు నీటిని భూమిలోకి ఇంకించే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేలా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని కోరారు.. ఇల్లు, ప్లాట్ లేదా నిర్మాణ ప్రాంగణంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసినప్పుడే సంబంధిత, నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్‌లకు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలకు అర్హత కల్పించే విధంగా విధానపరమైన మార్పులు తీసుకురావాలని ఆయన సూచించారు.. ఇంకుడు గుంత లేకుండా బోరు భావులకు అనుమతించకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించకుండా వృథాగా బయటకు పంపితే భవిష్యత్‌లో భూగర్భ జలాల కొరత మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు..

### నీరు ఉన్నప్పుడే.. విలువ తెలుసుకోవాలి..

ప్రస్తుతం నీరు అందుబాటులో ఉన్న సమయంలోనే, దాని విలువను గుర్తించకపోతే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రవిందర్ ముదిరాజ్ అన్నారు. రానున్న రోజుల్లో వేల అడుగుల లోతుకు బోర్లు వేసినా నీటి జాడ దొరకని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చినా, అధిక ధర చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా..! నీరు అందుబాటులో లేని దుస్థితి తలెత్తే అవకాశం ఉందన్నారు..“నీరు ఉన్నప్పుడే దాని విలువ తెలుసుకోవాలని.. నీరు దొరకని సమయంలో ఎంత డబ్బు పెట్టినా దొరకదని” వారు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే వర్షపు నీటి సంరక్షణ, నీటి పొదుపుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.. భూగర్భ జలాల పరిరక్షణను అధికారులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, అక్రమ బోర్లపై నిఘా పెంచడంతో పాటు ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రోత్సహించాలని వారు విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో మల్లేష్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ సిఎంసి జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు రవీందర్ ముదిరాజ్ వినతిపత్రం..

- శుద్ధి పేరుతో వేల లీటర్ల నీరు వృథా చేస్తూ..! రోడ్లు, డ్రైనేజీల్లోకి వ్యర్థజలాలు..!
- ప్రతి ఫిల్టర్ కేంద్రంలో ఇంకుడు గుంతలు ఏర్పాటుకై ప్రజావాణిలో ఫిర్యాదు..
- కుత్బుల్లాపూర్ సిఎంసి జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు వినతిపత్రం..
- వాటర్ ఫిల్టర్ వ్యర్థజలాలపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్..
- ప్రతి ఫిల్టర్ కేంద్రంలో ఇంకుడు గుంత తప్పనిసరి చేయాలి..

# వాటర్ ఫిల్టర్‌ల దందాలో..!

# నీటి వృథాకు అడ్డుకట్టేది..?






**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**
అనుమతులు లేకుండా నీటి వ్యాపారం నిర్వహిస్తూ, వాటర్ ఫిల్టర్ ప్లాంట్ల నుంచి వెలువడుతున్న వ్యర్థజలాలను రోడ్లపై, డ్రైనేజీల్లో, ఓపెన్ నాలాల్లోకి వదులుతున్న కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కోలా రవీందర్ ముదిరాజ్, గోపాల్‌రెడ్డి, మల్లేష్ ప్రజావాణిలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.. వాటర్ ఫిల్టర్ ప్రక్రియలో శుద్ధి అనంతరం వృథాగా వెలువడే నీటిని బయటకు వదలకుండా ప్రతి ఫిల్టర్ కేంద్రం తమ ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసి, వ్యర్థజలాలను అందులోకి మళ్లించేలా నిబంధనలు విధించాలని వారు కోరారు. నీటిని శుద్ధి చేసి వ్యాపారం చేస్తున్న ఫిల్టర్ కేంద్రాల నిర్వాహకులు, అదే ప్రక్రియలో వెలువడే నీటిని బాధ్యతారహితంగా రోడ్లు, డ్రైనేజీలు, నాలాల్లోకి వదలడంతో విమర్శలు తలెత్తుతున్నాయి..

నీటి వృథాతో పాటు పరిసరాల్లో పారిశుధ్య సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించాల్సిన అవసరం ఉన్న సమయంలో ఫిల్టర్ కేంద్రాల నుంచి వెలువడే నీటిని సైతం వృథాగా బయటకు వదలడం వల్ల భూగర్భ జలాల పరిరక్షణకు విఘాతం కలుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నీటి వనరులపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వృథాను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.. అనుమతులు లేకుండా నీటి వ్యాపారం నిర్వహిస్తున్న ఫిల్టర్ కేంద్రాలను గుర్తించి తనిఖీలు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘిస్తూ వ్యర్థజలాలను బయటకు వదులుతున్న కేంద్రాలపై భారీ జరిమానాలతో పాటు అవసరమైన చోట సీజింగ్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి వాటర్ ఫిల్టర్ కేంద్రంలో ఇంకుడు గుంతను తప్పనిసరి చేసి, దాని అమలును అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు.

భవిష్యత్‌లో నీటి కొరత మరింత తీవ్రం కాకుండా ఇప్పటి నుంచే నీటి వృథాపై నియంత్రణ చర్యలు చేపట్టాలని, నీటి సంరక్షణను కేవలం అవగాహన కార్యక్రమాలకే పరిమితం చేయకుండా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని వారు అధికారులను కోరారు.



## కేటీఆర్ సహా నలుగురి పాస్‌పోర్టుల తాత్కాలిక జప్తునకు ఆదేశం

-3 పేజి తరువాయి
చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు, ఫార్ములా–ఈ ఆపరేషన్స్(ఎఫ్ఈవో) ప్రతినిధి అల్బెర్టో లోంగోతోలపై 2024 డిసెంబరులో కేసు నమోదు చేసింది. దీనికి సంబంధించి నిందితులు అందరినీ విచారించిన అధికారులు వారి వాంగ్మూలం నమోదు చేయడంతోపాటు అభియోగపత్రాలు కూడా దాఖలు చేశారు. న్యాయస్థానంలో కేసు విచారణ కొనసాగుతోంది. ఇప్పుడు ఐదుగురు నిందితుల్లో నలుగురి పాస్‌పోర్టులు ఇంపౌండ్ చేయాలంటూ అనిశా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఐదో నిందితుడు విదేశీయుడు కావడంతో అతని పాస్‌పోర్టు జప్తు చేసే అధికారం ఇక్కడి అధికారులకు లేదు.

**విదేశాలకు వెళ్లకుండా అడ్డుకునేందుకు**
ఏదైనా నేరం నమోదైనప్పుడు నిందితులు విదేశాలకు వెళ్లకుండా అడ్డుకునేందుకు వారి పాస్‌పోర్టులను తాత్కాలికంగా జప్తు చేయిస్తారు. ఇలా జప్తు చేసే అధికారం ఆర్పీవోకు మాత్రమే ఉంటుంది. దర్యాప్తు అధికారులు తమ వద్ద నమోదైన కేసు, అందులో నిందితుల వివరాలు, పాస్‌పోర్టు జప్తు చేయాల్సిన అవసరాన్ని వివరిస్తూ స్వయంగా ఆర్పీవోకు లేఖ రాయొచ్చు. లేదా దర్యాప్తు సంస్థ చేసిన అభ్యర్థన మేరకు న్యాయస్థానమైనా ఆర్పీవోకు ఆదేశాలు జారీ చేస్తూ లేఖ రాస్తుంది. మాజీ మంత్రి, ఐఏఎస్ అధికారి నిందితులుగా ఉన్న ఈ కేసు పరిధి దృష్ట్యా అనిశా న్యాయస్థానం ద్వారా ఆర్పీవోకు లేఖ పంపారు. దీనిపై ఆర్పీవో తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

# సైమన్ గో బ్యాక్‌లా.. 'సర్' గోబ్యాక్

**దిల్లీ పెన్ పవర్::** భారతీయులపై పెత్తనం చేయడానికి బ్రిటిషర్లు ఏర్పాటు చేసిన సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా దేశమంతా ఒక్కటై ఉద్యమించినట్లుగానే ఇప్పుడు 'సర్'ను నిరసిస్తూ.. దేశప్రజలంతా ఉద్యమించే కాలం ఎంతో దూరంలో లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును లాగేసుకోవడానికి ఎన్నికల సంఘం ద్వారా ప్రధాని మోదీ చేస్తున్న కుట్రలను ప్రజలు సహించబోరని మండిపడ్డారు. మొత్తం 20 కోట్ల ఓట్లను తొలగించాలని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. అదే జరిగితే పేదవాడికి రాజ్యాంగం ప్రసాదించిన ఆయుధాన్ని లాక్కున్నట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఒక్కటి కావడం ఖాయమన్నారు. ఇందులో మమతాబెనర్జీ, శరద్‌పవార్, ఉద్ధవ్ ఠాక్రే, స్టాలిన్ అంతా ఒక్కటి కావాల్సిందేనని పేర్కొన్నారు. అస్సాంకు చెందిన 'ప్రతిదిన్' పత్రిక సోమవారం దిల్లీలో నిర్వహించిన సదస్సులో 'ఇండియాస్ నెక్స్ట్ చాప్టర్' అన్న అంశంపై రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

**మోదీ వ్యతిరేకుల ఓట్లను తొలగిస్తున్నారు**
"భారత్‌పై పెత్తనం చెలాయించడానికి బ్రిటిషర్లు 1928లో సైమన్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. అందులో ఏడుగురు సభ్యులూ బ్రిటిష్ వారే. అంతా మీరే ఉంటే మాకు న్యాయం జరగదంటూ లాలా లజపతిరాయ్ సైమన్ గోబ్యాక్ పేరిట నినదించి దేశాన్ని ఒక్కటి చేశారు. ఆ పోరాటంలో ఆయన అసువులు బాశారు. తర్వాత ఆ జెండా పట్టుకొని భగత్‌సింగ్ బయలుదేరారు. ఆ ఉద్యమమే తర్వాత దేశ స్వాతంత్ర్యానికి తోవ చూపింది. దాదాపు వందేళ్ల తర్వాత ఇప్పుడు.. మోదీ కూడా అదే తరహాలో ఎన్నికల సంఘాన్ని అనుకూలంగా మలుచుకొనే ఎత్తులు వేస్తున్నారు. 1950లో రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత తొలిసారి ఓటును రిజిస్టర్ చేయడం కోసం ఫాం-6లో తండ్రులు, తాతల గురించి అడిగారు. దేశవిభజన జరిగిన తర్వాత ఎవరు ఎక్కడి నుంచి వచ్చారో తెలుసుకోవడానికి ఆ నిబంధన పెట్టారు.ఆ తర్వాత జరిగిన ఎస్ఐఆర్‌లు అన్నీ ఓటు హక్కు ఇవ్వడానికి చేపట్టగా.. ఇప్పుడు తొలగించడానికి చేస్తున్నారు. 2014లో దేశంలో 81 కోట్ల మంది, 2019లో 91 కోట్ల మంది, 2024లో 97 కోట్ల మంది ఓటర్లు ఉండేవారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు దేశ జనాభా 35 కోట్ల నుంచి 140 కోట్లకు పెరిగింది. ఓటుహక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించాం. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే 13 కోట్ల ఓట్లను తొలగించడం వెనకున్న ఉద్దేశం ఏంటి? సామాజిక మధ్యమాల్లో మోదీకి వ్యతిరేకంగా ప్రచారం చేసే వారిని ఏఐ ద్వారా గుర్తించి వారందరి ఓట్లను తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకే అధికారాలన్నీ బూత్‌స్థాయి నుంచి తొలగించి కేంద్ర ఎన్నికల సంఘం వద్ద పెట్టుకున్నారు.ఈసీఐ.నెట్ వెబ్‌సైట్ నిర్వహించే అధికారాన్ని పూర్తిగా దిల్లీలో కేంద్రీకృతం చేశారు. దానివల్ల ఎవరిని చేరుస్తున్నారు.. ఎవరిని తొలగిస్తున్నారన్నది కిందిస్థాయి వారెవరికీ తెలియదు. కమిషన్‌లోని ముగ్గురు సభ్యుల్లో మిగతా ఇద్దరికీ ఏం జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొంది. ఉత్తరకొరియాలో ఎన్నికలు జరిగినా అక్కడ 100% మంది ఆ దేశాధ్యక్షుడు కిమ్‌కు ఓటేయాల్సిందే. ఇప్పుడు జ్ఞానేశ్‌కుమార్‌ను అక్కడికి పంపి శిక్షణ ఇప్పిస్తే 100% మంది మోదీకి ఓటు వేసేలా చేస్తారు" అంటూ రేవంత్ ఎద్దేవా చేశారు.

**సంఖ్యాబలం ఉంటేనే గౌరవం**
"రాజకీయాల్లో నంబర్ ఉంటేనే గేమ్ నడుస్తుంది. మన దగ్గర సంఖ్యాబలం ఉంటేనే దిల్లీలోని పెద్దలు పిలిచి కూర్చోమంటారు. లేదంటే గేట్‌లోకి కూడా రానివ్వరు. మోదీ.. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల పేరుతో లోక్‌సభ సీట్ల సంఖ్యను పెంచి పెద్ద రాష్ట్రాలను మరింత పెద్దగా చేసి, చిన్న రాష్ట్రాలను చంపేయాలనుకుంటున్నారు. దక్షిణాదిలో ప్రస్తుతం 132 సీట్లున్నాయి. కొత్తగా 66 వచ్చినా మొత్తం సీట్లు 198కి చేరవచ్చు. 850కి పైగా కాబోయే లోక్‌సభ సీట్లలో.. దక్షిణాదివి పోను.. దాదాపు 650 సీట్లు ఉత్తరాది చేతుల్లో ఉంటాయి. అప్పుడు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు దక్షిణాది అవసరమే ఉండదు. అదే జరిగితే మా గురించి ఏం పట్టించుకుంటారు? ఇప్పటికే కేంద్రంలో అన్ని ముఖ్యమైన మంత్రి పదవులను ఉత్తరాది వారికే కట్టబెట్టారు. రాబోయే రోజుల్లో ఇంకేమీ లభించే పరిస్థితి ఉండదు.

**రాముడిని భాజపా చోరీ చేసింది..**
ఉత్తరాది వారు ఆర్యన్‌లు, దక్షిణాదివారు ద్రావిడులు. మేం శివభక్తులమైతే ఉత్తరాదివారు రామభక్తులు. అందుకే రాముడిని భాజపా చోరీ చేసింది. మోదీ సహా భాజపా నాయకులంతా ఎక్కడైనా జైశ్రీరామ్ అంటారే తప్ప.. హరహర మహాదేవ్ అని అనరు. శివుడు పేదల దేవుడైతే, రాముడు ధనికుల దేవుడు. భాజపా ధనవంతుల పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతానికి 175 ఎమ్మెల్యే, 25 ఎంపీ స్థానాలు ఉండటంవల్ల మా మీద ఎప్పుడూ జులుం చలాయించేవారు. మేం పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఇలా మైనార్టీలను అణచివేసిన ప్రతిసారీ ప్రపంచవ్యాప్తంగా విప్లవాలు పుట్టుకొచ్చాయి. అందుకే మోదీ ప్రజల మనసులను గెలుచుకోవాలి తప్ప.. నియోజకవర్గాల విభజన కాదు. ఇది దేశానికి కూడా ప్రమాదకరం. ఏబీవీపీ కార్యకర్తగా ఇది నా ఆందోళన. ఇది కేవలం కాంగ్రెస్ భావనే కాదు.. దేశం మొత్తం అభిప్రాయం. ఈ దేశ ప్రజలు అత్యంత తెలివైనవారు. అందుకే వారి ఓటును తొలగించడంపై మోదీ దృష్టి సారించారు.

# పైపులైన్ పగిలి.. ఐదు రోజులుగా తాగునీటి కటకట

**పల్లెగూడెం బ్రిడ్జిపై నాలుగు చోట్ల మిషన్ భగీరథ పైపులు ధ్వంసం.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఆరోపణలు**

**ఖమ్మం,పెన్ పవర్,సెప్టెంబర్ 28** ఏదులాపురం: మిషన్ భగీరథ పైపులైన్ పగిలి ఐదు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో 12 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం బ్రిడ్జిపై మిషన్ భగీరథ పైపులైన్ నాలుగు చోట్ల పగిలిపోయి భారీగా నీరు వృథాగా పోయింది. పైపులైన్ మరమ్మతులు చేపట్టకపోవడంతో ఖమ్మం రూరల్ మండల పరిధిలోని 12 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయినట్లు స్థానికులు తెలిపారు.

పైపులైన్ దెబ్బతిన్న వెంటనే మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో వారు పనులకు దూరంగా ఉంటున్నారని సీపీఐ(ఎం) నాయకులు పేర్కొన్నారు. దీంతో పైపులైన్ మరమ్మతులు చేపట్టే పరిస్థితి లేకపోవడంతో



సమస్య మరింత తీవ్రమైందన్నారు.

ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీరు అందకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే ఏర్పాట్లు కూడా పూర్తిస్థాయిలో లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇంటి అవసరాలకు, తాగునీటికి నీటి కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.

ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు చెల్లింపులు చేయకపోవడం, కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం, అధికారులు సమస్యను సకాలంలో పరిష్కరించకపోవడం వల్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎం) ఏదులాపురం మున్సిపాలిటీ కార్యదర్శి ఊరడి సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. 12 గ్రామాలకు ఐదు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయినా అధికారులు స్పందించకపోవడం ఆందోళనకరమన్నారు.

వెంటనే పల్లెగూడెం బ్రిడ్జిపై దెబ్బతిన్న మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని, అప్పటివరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా గ్రామాలకు తాగునీటిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి 12 గ్రామాల ప్రజల తాగునీటి కష్టాలను పరిష్కరించాలని కోరారు.

# గెలుపు గుర్రాల కోసం వేట

**హైదరాబాద్, సెప్టెంబర్ 28, పెన్ పవర్:**
ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక ఖాయమయింది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు పోటీపడనున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్యనే పోరు ఉండనుంది. త్రిముఖ పోరులో గెలుపు ఎవరిదన్న లెక్కల్లో ఇప్పుడు రాజకీయ పార్టీలు ఉన్నాయి. అభ్యర్థుల ఎంపిక కీలకం కానుంది.ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థిపై గెలుపొందారు.అయితే, ఇటీవలదానం నాగేందర్ అనర్హత వేటుకు గురికావడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్,
బీఆర్ఎస్, బీజేపీ పార్టీలలో అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరుగుతున్నాయి.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో దానం నాగేందర్ కు గట్టి పట్టుంది. కాంగ్రెస్ నుంచి ఒకసారి, బీఆర్ఎస్ నుంచి రెండుసార్లు ఇక్కడినుంచి గెలిచారు. ఆయన వ్యక్తిగత బలం కొంత తోడయ్యే అవకాశముంది. అధికార కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీ చేసే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఒకింత కొంత అడ్వాంటేజీఅని అంటున్నారు. హైదరాబాద్ నగరంలో జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలిచింది. కంటోన్మెంట్, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో ఖైరతాబాద్ లోనూ తమదే గెలుపు అన్న
ధీమాలో ఉంది. మరొకవైపు బీఆర్ఎస్ రెండుసార్లు వరసగా ఖైరతాబాద్ లో గెలిచింది. అభ్యర్థి దానం నాగేందర్ అయినా 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడంతో కారు పార్టీ గెలుపుపై ధీమాకనపరుస్తుంది. మరొకవైపు 2014లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి చింతల రామచంద్రారెడ్డి గెలవడంతో తాము కూడా రేసులో ఉన్నామని భావిస్తున్నారు. ఇలా మూడుపార్టీలూ ఎవరికి వారే ధీమాలో ఉన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ విడుదల చేయనందున మరియు ఎన్నికలు జరగనందున, గెలుపు ఎవరిదనేది ప్రస్తుతంచెప్పలేక పోయినా ఎడ్జ్ మాత్రం కాంగ్రెస్ కే ఉంటుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. . దానం నాగేందర్ అనర్హత వేటును సమర్థించడంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక మాత్రం అనివార్య మైంది. ఈనేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు రాజకీయ పార్టీల నేతలు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఖైరతాబాద్ ఉప ఎన్నికలో బీజేపీ విజయం
తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తమ పార్టీ వైపే మొగ్గు చూపుతారని పేర్కొన్నారు సుప్రీంకోర్టు తీర్పు తర్వాత దానం నాగేందర్ స్పందిస్తూ, ఖైరతాబాద్ తనకు వ్యక్తిగతంగా బలమైన ప్రాంతమని,రాబోయే ఎన్నికల్లోనూ గెలుపు తనదేనని విశ్వాసం వ్యక్తం చేశారు. . ఈ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కూడా ప్రత్యేక వ్యూహాలతో సన్నాహాలు ప్రారంభిస్తున్నాయి. మరి
చివరకు ఖైరతాబాద్ ప్రజలు ఎటువైపు నిలుస్తారన్నది చూడాలి. ఎన్నికల షెడ్యూల్ వెలువడి, అభ్యర్థులు ఖరారైన తర్వాతే అసలైన పోటీ మరియు గెలుపు సమీకరణాలు స్పష్టమవుతాయి.

# మంత్రివర్గ విస్తరణకు మళ్లీ బ్రేక్

**హైదరాబాద్, సెప్టెంబర్ 28, పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయాల్లో మంత్రివర్గ విస్తరణ అంశం ఎప్పుడూ వార్తల్లో ఉంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా ఇప్పటివరకూ పూర్తిస్థాయి కేబినెట్ ఏర్పడలేదు. తాజాగాఅందుతున్న సమాచారం ప్రకారం, ఈ ఏడాది ఆఖరు వరకు లేదా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం లేదని తెలుస్తోంది.ప్రభుత్వంలో ఇప్పటికే రెండు మంత్రిపదవులు ఖాళీగా ఉండగా, ఇటీవల కొండా సురేఖ ఉద్వాసనతో ఆ సంఖ్య మూడుకి చేరింది. ఖాళీలను తక్షణమే భర్తీ చేస్తారని.. దసరాలోపు విస్తరణ ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అయితే కాంగ్రెస్‌రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ విదేశీ పర్యటనకు వెళ్లడం.. మరోవైపు అధిష్టానం సమయం తీసుకోవాలని భావిస్తుండటంతో ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ ఉండదని అర్థమైపోయింది. కొత్తగాబాధ్యతలు స్వీకరించే వారికి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రాంతీయ సమీకరణాలు అర్థం కావడానికి కాస్త సమయం పడుతుంది.మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో సామాజిక వర్గాల సమతుల్యత పాటించడం రేవంత్ సర్కార్‌కు కత్తి మీద సాములా మారింది. ఇటీవల కొండా సురేఖ నిష్క్రమణ తర్వాత, ఆ స్థానాన్ని భర్తీ చేసే క్రమంలో బీసీ వర్గాలకు చెందిన మున్నూరుకాపు, పద్మశాలి, గౌడ వర్గాలకు చెందినముగ్గురు మహిళలకు కీలక బాధ్యతలు



అప్పగించారు. కానీ కేబినెట్ కూర్పులో ప్రాంతీయ, కుల సమీకరణాల ఒత్తిడి అధికార పార్టీపై స్పష్టంగా కనిపిస్తోంది. యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒకరికికేబినెట్‌లో చోటు దక్కాలని సుదీర్ఘకాలంగా డిమాండ్ వినిపిస్తోంది. అలాగే లంబాడాల నుంచి కచ్చితంగా ఒకరికి స్థానం దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి.ఉమ్మడి నిజామాబాద్ నుంచిసుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వరంగల్ నుంచి మాధవరెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఎప్పటినుంచోకేబినెట్ సీటు కోసం ఎదురు చూస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పేరు కూడా కొత్త టీమ్‌లో వినిపిస్తోంది. ఒకవేళ పీసీసీ అధ్యక్షుడికి మంత్రివర్గంలో చోటు ఇస్తే, ప్రస్తుత మంత్రులలో ఒకరికి ఆబాధ్యతలు అప్పగించేలా వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను
మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆ స్థానం లక్ష్మణ్‌కుమార్‌కు దక్కవచ్చనే చర్చ కూడా జరుగుతోంది.హడావుడిగా కేబినెట్‌విస్తరణ చేపట్టడం కంటే రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వరకు వేచి చూడాలని హైకమాండ్ యోచిస్తున్నట్టు సమాచారం. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు చేస్తే.. ఎన్నికల సమయంలోఅసంతృప్తి రగులుతుందనే భయం కూడా పార్టీని వెంటాడుతోంది. అందుకే అలాంటి వాటికి తావివ్వకుండా చూసేందుకే ఈ తాత్సారం జరుగుతోందని స్పష్టమవుతోంది.

# అధికారమే లక్ష్యంగా కమలం పావులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27, పెన్ పవర్:**
దక్షిణాదిలో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని మరింతపటిష్టం చేసేందుకు హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా తెలంగాణ బీజేపీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఐదుగురు ప్రముఖులతో కూడిన ప్రత్యేక నాయకత్వ కమాండ్ స్ట్రక్చర్‌ను
తెరపైకి తెచ్చింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రకటించిన ఈ సంస్థాగత మార్పులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తున్నాయి.అయిదుగురి కమాండ్ స్ట్రక్చర్‌లో రాజకీయ వ్యవహారాలు చూసేందుకుముగ్గురు, సంస్థాగత బాధ్యతలు నిర్వర్తించేందుకు ఇద్దరు సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. రాజకీయ వ్యవహారాల వైపు నుంచి చూస్తే.. కర్ణాటకకు చెందిన ఎమ్మెల్యే అభయ్ పాటిల్, రేఖా శర్మలు
కో-ఇన్‌చార్జ్‌లుగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ ఇన్‌చార్జ్‌గా సునీల్ బన్సాల్ పైన పార్టీ అధిష్టానం మరోసారి నమ్మకం ఉంచి అదే స్థానంలో కొనసాగించింది.ఇక సంస్థాగత విభాగం బలోపేతంపై ప్రత్యేకదృష్టి సారించిన బీజేపీ హైకమాండ్, మధుకర్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రాష్ట్ర ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా నియమించింది. ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త అయిన మధుకర్ కు
మధ్యప్రదేశ్ బీజేపీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా పనిచేసిన అనుభవం ఉంది. ఇకపై హైదరాబాద్ కేంద్రంగా తన బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అలాగే రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీగా దాశరథినినియమించారు. ఆయన వరంగల్ కేంద్రంగా పనిచేయనున్నారు. జాతీయ జనరల్ సెక్రటరీ బి.ఎల్.సంతోష్ వర్గానికి చెందిన నేతలుగా వీరికి పార్టీలో బలమైన గుర్తింపు ఉంది.తెలంగాణలో ఇటీవలి
పరిణామాలు, మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బీజేపీ ఈ సరికొత్త ప్రయోగానికి తెరలేపింది. ఒకవైపు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలని చూస్తున్న కాషాయ పార్టీకి, క్షేత్రస్థాయిలోఅంతర్గత సమన్వయ లోపం పెద్ద సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ వ్యవహారాలు, సంస్థాగత పటిష్టతను వేర్వేరుగా విభజించి వేర్వేరు కేంద్రాల నుంచి పర్యవేక్షించాలని హైకమాండ్
భావించింది.రెండు తెలుగు రాష్ట్రాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న బీజేపీ, రాబోయే ఎన్నికల నాటికి కేడర్‌లో జోష్ నింపేందుకు ఈ నాయకత్వ పునర్వ్యవస్థీకరణ దోహదపడుతుందని అంచనా వేస్తోంది.ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న సమర్థులైన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీలో క్రమశిక్షణను మరింత కఠినతరం చేయాలని చూస్తోంది. అయితే రాష్ట్ర నాయకత్వానికి, జాతీయస్థాయి నుంచి నియమితులవుతున్న ఈ కమాండ్ స్ట్రక్చర్‌కు మధ్య సమన్వయం ఏ మేరకు కుదురుతుంది.. క్షేత్రస్థాయిలో ఇది పార్టీకి ఏ విధమైన ఫలితాలను ఇస్తుంది.. అనేది వేచి చూడాలి.

## గ్రామ సమస్యలపై గ్రీవెన్స్ లో వినతి




గ్రామ సమస్యలపై గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేస్తున్న గిరిజన నాయకులు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్: 28:** గార్ల మండలంలోని ముత్తి తండా గ్రామంలో సైడ్ డ్రైనేజ్ నిర్మాణం కు, అంగన్వాడి భవనం నిర్మాణముకు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. ముత్తి తశీడ గ్రామంలో నెలకొన్న సమస్యలపై తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండా ఆయన ఈ గ్రామంలో అంగనవాడి భవనం లేక అద్దె ఇంట్లోనే అసౌకర్యాల నడుమ చిన్నారులు విద్యాభ్యాసం చేస్తున్నారని అన్నారు. వర్షాకాలం నేపద్యంలో గ్రామంలో డ్రైనేజీ లు లేక మురుగు నీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తశీడా లో ఉన్న ఒక సైదు డ్రైనేజీలో మురుగునీరు, చెత్త చెదారం పేరుకపోయి దోమలతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పూడికతీత పనులు వెంటనే చేపట్టాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల నాయకులు భూక్య వెంకటేష్ నాయక్ ఉన్నారు.

## భార్యను రోకలి బండతో కొట్టి హత్య

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్లోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధి (బాగ్లింగంపల్లి)లో దారుణం చోటుచేసుకుంది. తీవ్ర కుటుంబ కలహాల కారణంగా భార్యను భర్త రోకలి బండతో బాది దారుణంగా హతమార్చాడు. మృతురాలుతేజస్వి (28) భర్త ,కుప్పల నరేందర్ ఆర్టీసీ క్రాస్రోడ్స్లోని ఒక హోటల్ పని చేస్తున్నాడు. ఈ దంపతులు సుమారు 4 నెలల క్రితమే బాగ్లింగంపల్లికి వచ్చారు. వీరికి 5 ఏళ్ల కుమారుడు (లోహిత్) ఉన్నాడు. ఆదివారం ఉదయం దంపతుల మధ్య కుటుంబ విషయమై తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆవేశంతో రగిలిపోయిన నరేందర్.. ఇంట్లోని రోకలి బండతో భార్య తలపై బలంగా బాదాడు. తలకు తీవ్ర గాయమైరక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి ఇన్స్పెక్టర్ ఎల్. మధుబాబు బృందం ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్నిగాంధీ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేశారు.

## విద్యుత్ ఉద్యోగిపై కర్రతో దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** విద్యుత్ వినియోగదారుడు, విద్యుత్ ఉద్యోగిపై దాడి చేసిన ఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గింది.వివరాల్లోకి వెళితే ..సరూర్ నగర్ పోచమ్మబాగు చెందిన శివ నివా సంలో ఓ ఫేజ్ కరెంటు రాకపోవ డంతో ఆదివారం ఉదయం సంబం ధిత అధికారులకు ఫిర్యా దు చేశాడు. అదే సమయంలో విద్యుత్ అధికా రులు మరో పనులపై ఉన్న నేప థ్యంలో వీరి ఇంటి కరెంటు సరఫ రాను పునరుద్ధరించడంలో ఆలస్యం జరిగింది. దీంతో సదరు వినియోగదా రుడు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే కోపంతో సరూర గర్ విద్యుత్ ఏఈ కార్యాలయానికి చేరుకుని ఆపరేటర్ శివ వాగ్వాదా నికి దిగాడు. ఈ సమాచారం అందు కున్న ఏఈతో పాటుగా గ్రీన్పార్కు కాలనీకి చెందిన విద్యుత్ ఉద్యోగి రాజి రెడ్డి సరూర్ నగర్ సెక్షన్ కార్యాలయా నికి చేరుకున్నారు. సమస్య ఏంటని ప్రశ్నిస్తున్న క్రమంలోనే వినియోగదా రుడు శివ తీవ్రమైన పదజాలంతో రాజిరెడ్డిని దూషించడంతో పాటు తీవ్ర ఆగ్రహానికి గురై ఓ కర్రతో రాజి రెడ్డిపై దాడి చేశాడు. దీంతో తీవ్ర గాయాలకు గురైన రాజిరెడ్డి సరూర్న గర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సరూర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్‌లో ఎఫ్‌పీటీఏ 65వ జాతీయ వార్షిక సదస్సు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో ఫెడరేషన్ ఆఫ్ పేపర్ ట్రేడర్స్ అసోసియేషన్స్ (ఎఫ్‌పీటీఏ) 65వ జాతీయ వార్షిక సదస్సుకు శ్రీకారం చుట్టారు. బంజారాహిల్స్‌లోని తాజ్ దక్కన్‌లో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అక్టోబర్ 2 నుంచి 5 వరకు నోవాటెల్ హెచ్ఐసీసీలో జరిగే ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా పేపర్ వ్యాపారులు, తయారీదారులు, పారిశ్రామిక ప్రముఖులు హాజరుకానున్నారు. పేపర్ పరిశ్రమ అభివృద్ధి, ఎంఎస్ఎంఈలకు వర్కింగ్ క్యాపిటల్, నోట్‌బుక్స్‌పై జీఎస్టీ సరళీకరణ, రీసైకిల్డ్ పేపర్ వినియోగం వంటి కీలక అంశాలపై సదస్సులో చర్చించనున్నారు.

## విద్యుత్ సౌదాలో మహా నిరసన సభ
## పదోన్నతుల్లో అన్యాయాలను అరికట్టాలని డిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:** పదోన్నతుల్లో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని కోరుతూ ఖైరతాబాద్ లోని విద్యుత్ ప్రధాన కార్యాలయం విద్యుత్ సౌదాలో సోమవారం మహా నిరసన సభ ను నిర్వహించారు. రాష్ట్రంలో నలుమూలల నుంచి సుమారు 800 మంది ఉద్యోగులు నిరసన సభలో పాల్గొని అన్యాయాలను సరిచేయాలని ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘంఅధ్యక్షుడు డి.శ్యామ్ మనోహర్, సెక్రెటరీ జనరల్ రమేష్ మేడి, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొమ్ము చంద్రయ్య మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎండీ ప్రభాకర్ రావు తీసుకొచ్చిన 954 టీఓ ఓ తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క ఉద్యోగికి అన్యాయం జరగకుండా పాత విధానాన్నే అమలు చేయాలని ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ సమస్య ను అప్పటి పిసిసి రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్కులకు సైతం విన్నవించినట్లు తెలిపారు. ప్రభుత్వంలో కొచ్చినా తమ సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్గలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను సారి చెయ్యాలని కోరారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయబద్ధంగా పదోన్నతులు, అవకాశాలు రావాలన్నదే మా ఆకాంక్ష అని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే శాంతియుత పద్ధతిలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జగ్గన్నపేటలో సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ పెన్ పవర్: :** ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో ప్రధానమంత్రి సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం కింద రెండు గృహాలపై ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ప్లాంట్లను రాష్ట్ర మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు.

ఒక్కో గృహంపై 2 కిలోవాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ప్లాంట్లను ప్రారంభించిన అనంతరం మంత్రి సీతక్క లబ్ధిదారులతో మాట్లాడారు.

అనంతరం ఉపాధి హామీ పథకం 2026-27 నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన శ్రీ సీతారాముల గ్రామ సమాఖ్య భవనాన్ని మంత్రి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రజలకు మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందని అధికారులు తెలిపారు.

# వితంతు పెన్షన్ మంజూరు చేయాలని గ్రీవెన్స్ లో మహిళ వినతి



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న బాధితురాలు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సంగం ధనమ్మ అనే వితంతు బాధితురాలలు సిపిఎం నాయకులతో కలిసి సోమవారం గ్రీవెన్స్ లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనమ్మ భర్త గత ఐదు సంవత్సరాలు క్రితం చనిపోయాడని అప్పుడు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా రికార్డు లలో పేరు వచ్చిందని ఆన్లైన్ లో పేరు రాలేదని అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ కోసం అనేకసార్లు కార్యాలయాలు, చుట్టూ ప్రభుత్వ అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినని అధికారులు ఆన్లైన్లో పేరు రాలేదని చెప్తున్నారని వాపోయారు. ఇంటీ పెద్ద దిక్కును కొల్పోయి కుటుంబం గడవలేని పరిస్థితి ఉందని అధికారులు,స్థానిక ఎమ్మెల్యే స్పందించి పెన్షన్ మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని గ్రీవెన్స్ లో ఫిర్యాదు

అనుమతి కోసం 16 నెలలుగా ఎదురుచూస్తున్న బాధితురాలు



గ్రీవెన్స్ ఎదుట వినతిపత్రం చూపుతున్న బాధితురాలు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ :28** కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పుట్టకోట బజారుకు చెందిన చంద్రగిరి రమాదేవికి ఇంటి నిర్మాణం కొరకు హౌసింగ్ శాఖ అధికారులు అనుమతి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి .శ్రీనివాస్,మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు కోరారు. 2025 జూన్ నెలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేయగా ఇంటి నిర్మాణం మొదలుపెట్టిన లబ్ధిదారురాలు రమాదేవి కి నువ్వు ఫోటో దిగలేదని నీకు బిల్లు రాదని హౌసింగ్ అధికారులు చెప్తున్నారని సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులతో కలిసి ధర్నా చేసి అనంతరం గ్రీవెన్స్ లో ఎంపీడీఓ మంగమ్మ కు గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం ఇచ్చిన వెంటనే ఇంటి నిర్మాణంలో భాగంగా పునాది నిర్మాణం చేపట్టి హౌసింగ్ అధికారులను కలిస్తే నువ్వు ఫోటో దిగలేదు అని నీది పాత పునాది అని నువ్వు ఇల్లు కట్టవద్దు నీకు బిల్లులు రావని చెపుతున్నారని గోడు వెళ్ళబోసుకున్నారు. అనేకసార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లోను,హౌసింగ్ ఏఈ, పీడీ, డీఈ లను కలవడం జరిగిందని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల క్రితం భర్త చనిపోగా ఇద్దరు ఆడపిల్లలతో కూలి నాలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఇంటి నిర్మాణం కొరకు కొనుగోలు చేసిన మెటీరియల్స్ శిథిలావస్థకు చేరుకుంటున్నయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి పేద కుటుంబానికి చెందిన నాకు ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అంబటి వీరస్వామి, షేక్ మౌలానా, షేక్ బాజీ,లల్లూ, తదితరులు ఉన్నారు

## 8వ డివిజన్డివిజన్ లో 2.34 లక్షల CMRF చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్



లబ్ధిదారులకు చెక్కిలు పంపిణీ చేస్తున్న 8వ డివిజన్ కార్పొరేటర్ లాలావత్ సైదులు నాయక్

**ఖమ్మం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారి సిఫారసు మేరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన లబ్ధిదారులుకు 8వ డివిజన్ లో కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి (CMRF) మంజూరైన చెక్కులను అందజేశారు. లబ్ధి పొందిన వారు భానోతు సీత 20.000/- కుర్ర లక్ష్మి 60.000/- మహమ్మద్ యాకూబ్ 60.000/- దాచేపల్లి ప్రభాకర్ 38.000/-కామ నందిని 37.000/- బానోతు సుశీల 19.000/- రూపాయలు. ఈ సందర్భంగా సైదులు గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు.సన్నబియ్యం,ఉచిత కరెంటు, ఉచిత గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇప్పటికే రాష్ట్రంలో నాలుగు లక్షల పైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మొదలైన సంక్షేమ పథకాలు ఇప్పటికే అమలు చేశామని పేర్కొన్నారు. విద్య వ్యవస్థల్లో మార్పులు తీసుకొచ్చి నాణ్యమైన విద్యను అందించాలని ప్రజా ప్రభుత్వం భావించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సైదులు గారితో పాటు డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ లోకల్ 'స్టేటస్' మారదు!

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ పౌరులుగా గుర్తింపు పొందాలంటే ఏం చేయాలి? ఇది పెద్ద చిక్కు ప్రశ్న. రాష్ట్ర విభజన తర్వాత.. ఏర్ప డిన తెలంగాణలో ఉద్యోగాలు, విద్య వంటి విషయాల్లో లోకల్ స్టేటస్ పెద్ద వివాదంగా మారింది. దీనిపై గతంలోనే ప్రభుత్వం వివరణ ఇచ్చినా.. దీనిపై అనేక సందేహాలు ఉన్నాయి. తెలంగాణలో జన్మించిన ప్రతి ఒక్కరికీ లోకల్ స్టేటస్ ఉంటుంది. కానీ, ఇతర వ్యక్తుల మాటేంటి? అనేది ప్రశ్న.దీనికి తాజాగా సుప్రీంకోర్టు మరోసారి సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. ఎవరైనా సరే.. తెలంగాణలో జన్మిస్తే.. వారికి ఆటోమేటిక్‌గానే స్టేటస్ వచ్చేస్తుంది. ఇతర వ్యక్తులకు అంటే.. విద్యార్థులకు.. మాత్రం నాలుగు సంవత్సరాలు వరుసగా తెలంగాణలో చదివితేనే లోకల్ స్టేటస్ కింద రిజర్వేషన్ లభిస్తుందన్నది తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు. వాస్తవానికి గతంలోనూ రాష్ట్రపతి ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్రాల విభజన తర్వాత.. రాష్ట్రపతి ఉత్తర్వులు ఇవ్వడం కామన్.

దీనిని అనుసరించి రిజర్వేషన్, ఉద్యోగాలు, విద్య వంటివాటిని ప్రభుత్వాలు నిర్దేశిస్తాయి. దీని ప్రకారం.. రాష్ట్రపతి కూడా.. తమ ఉత్తర్వుల్లో నాలుగు సంవత్సరాల పాటు తెలంగాణలో వరుసగా చదువుకున్న వారిని లోకల్‌గానే పరిగణిస్తారు. అయితే.. రెండేళ్లు చదివి విరామం ఇస్తే.. కుదరదు. ఇదే విషయంపై తాజాగా సుప్రంకోర్టు స్పష్టత ఇచ్చింది. వరుసగా నాలుగేళ్లపాటు చదివిన వారికి మాత్రమే లోకల్ స్టేటస్ దక్కుతుందని.. దీని విషయంలో ఎలాంటి మార్పులు లేవని తేల్చి చెప్పింది.

**ఎందుకు?**

ఉద్యోగాల భర్తీ.. విద్యాసంస్థల్లో సీట్ల విషయంలో స్థానికతకు



పెద్ద ప్రాధాన్యం ఉంటుంది. ఉద్యోగాల విషయానికి వస్తే.. స్థానిక అభ్యర్థులకు 90 శాతం ఉద్యోగాలను రిజర్వ్ చేస్తే.. ఇతరులకు 10 శాతమే ఉంటున్నాయి. దీంతో పోటీ ఎక్కువగా ఉంటే.. అభ్యర్థులు అవకాశాలు పోగొట్టుకుంటున్నారు. అలానే.. విద్యాసంస్థల్లోనూ.. లోకల్ విద్యార్థులకు సీట్లు త్వరగా లభిస్తాయి. నాన్ లోకల్ కేటగిరీకి ఖర్చుతో పాటు సీటు లభ్యత కూడా కష్టంగానే ఉంది. దీంతో లోకల్ స్టేటస్ కు భారీ డిమాండ్ ఏర్పడింది.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సీఈసీ.. రాజీనామా చేయాలి



అంబేద్కర్ కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**

ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించేలా ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించాలని, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఓటర్ల హక్కులను కాపాడాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్యానికి కాపలాదారుగా ఉండాల్సి ఉండగా, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలిపై ప్రతిపక్షాలు, ప్రజాస్వామ్యవాదుల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందన్నారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు, ఓట్ల తొలగింపు, ఈవీఎంలపై వ్యక్తమవుతున్న అనుమానాలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతలు లేవనెత్తుతున్న 'ఓట్ చోరీ' ఆరోపణలపై ఎన్నికల కమిషన్ స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కోల్పోయే పరిస్థితి రాకుండా కేంద్ర ఎన్నికల కమిషన్ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని, ఎన్నికల వ్యవస్థలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఓట్ల చోరీపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు మేదరమెట్ల గిరిప్రసాద్, ధరావత్ వీరన్న, భూక్య హరినాయక్, కట్టెబోయిన బిక్షమయ్య, సోమనబోయిన శివ, బన్ను, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



ఎరువుల దుకాణాల రసీదులను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి రామారావు



గోడంలో ఎరువుల స్టాక్ ను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** ఎరువుల విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్లపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు సోమవారం గార్ల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలు, నిల్వలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల స్టాక్‌బోర్డు, స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ చెల్లుబాటు, ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. లైసెన్స్‌లో పొందుపరిచిన, అనుమతి ఉన్న ఎరువులను మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లకు స్పష్టం చేశారు. అనుమతి లేని ఎన్‌పీకే మిశ్రమ ఎరువులను విక్రయించినా, నిషేధిత కలుపు మందు పారాక్వాట్‌ను రైతులకు విక్రయించినా లేదా దుకాణాల్లో నిల్వ ఉంచినా సంబంధిత డీలర్లపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించాలని, స్టాక్ రిజిస్టర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రతి విక్రయాన్ని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రం ద్వారా నమోదు చేయాలని తెలిపారు. రిజిస్టర్‌లో నమోదైన నిల్వ, ఈ-పాస్ యంత్రంలో చూపించే స్టాక్, గోదాములో భౌతికంగా ఉన్న స్టాక్ మధ్య ఎలాంటి తేడాలు ఉండకూడదని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా డీలర్లు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎరువుల విషయంలో అక్రమ నిల్వలు, అనధికార విక్రయాలు, రికార్డుల్లో తేడాలు గుర్తిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల సరఫరా, విక్రయాలపై తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

# హైదరాబాద్ బీఆర్కే భవన్ ఎదుట నిరసన

**హైదరాబాద్ పెన్ పవర్:**

దేశంలో పౌరుల ఓటు హక్కును కాలరాస్తూ 'ఓట్ల చోరీ' జరుగుతోందని మా నేత రాహుల్ గాంధీ చేసిన హెచ్చరికలు నేడు అక్షరాలా నిజమని తేలాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో లక్షలాది ఓట్లను అక్రమంగా తొలగించిన తీరును స్వయంగా ఎన్నికల కమిషనర్లే అంగీకరించడం దేశ ప్రజాస్వామ్యానికే పెను ముప్పని అన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు, టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బీఆర్కే భవన్ ఎదుట నిరసన చేపట్టడం జరిగిందని అయన అన్నారు.

తరువాత పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ ,మహమ్మద్ అజారుద్దీన్ , ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఎన్నికల కమిషనర్కు వినతిపత్రం అందజేశామని అన్నారు.

ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన ఓటు హక్కును కాపాడుకోవడానికి రాజ్యాంగాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కనపెట్టి కలిసిరావాలి. ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించే వరకు కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని భట్టి అన్నారు.

# ఆ ఫార్ములానే నన్ను గెలిపించింది: లోకేష్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నికల్లో గెలుపు మజా ఇస్తుందని.. ఓడిపోతే.. నీరసం వస్తుందని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. అయితే.. గెలుపుతోపాటు ఓటమిని కూడా బలంగా తీసుకోవాలని సూచించారు. 2019లో తాను ఓడిపోయినప్పుడు.. అనేక అవమానాలు ఎదురయ్యాయని తెలిపారు. అయితే.. వాటిని సవాలుగా తీసుకుని.. మళ్లీ ఓడిపోయిన చోటే పోటీ చేయాలని అనుకున్నట్టు తెలిపారు. ఎందుకు ఓడిపోయామో అధ్యయనం చేసి.. దానిని సరిచేసుకుని ముందుకు సాగానని చెప్పారు. ఇదే ఫార్ములా నాయకులకు వర్తిస్తుందన్నారు.ఓటమి తర్వాత కుంగిపోయి.. నియోజనకవర్గాలకు దూరంగా ఉంటే ఇబ్బందులు పెరుగుతాయన్నారు. తాను ఓడిపోయినా.. నియోజకవర్గంలో పర్యటించి ప్రజలను నిరంతరం కలుసుకుని.. వారికి హామీలు ఇచ్చానని గుర్తు చేసుకున్నారు. ఆ నమ్మకమే తనను 93 వేల ఓట్ల మెజారిటీతో గెలిచేలా చేసిందని లోకేష్ వివరించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎటు చూసినా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ప్రతి విషయాన్నీ రాజకీయ కోణంలోనేకాకుండా.. ప్రజల కోణంలో తాను ఆలోచన చేస్తానన్నారు.తాజాగా సోమవారం ఉదయం మంగళగిరి నియోజకవర్గంలోని 347 మంది పేదలకు ఇళ్ల పట్టాలను నారా లోకేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పట్టాల సమస్య పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదలతో పనిచేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 2 వేల కోట్ల రూపాయల విలువైన ఇళ్ల పట్టాలను పేదలకు పంపిణీ చేశామని వివరించారు. ఇక ముందు కూడా ఈ యజ్ఞం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా పట్టాదారులకు బట్టలు పెట్టి.. కానుకలు అందించారు. ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేయించారు.

**చేసింది చెప్పాలి..**

ప్రతి ఎమ్మెల్యే తమ తమ నియోజకవర్గాల్లో పర్యటించాలని లోకేష్ పిలుపునిచ్చారు. చేసింది చెప్పుకోవాలన్నారు. ప్రభుత్వ పరంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని.. వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అదేసమయంలో ఎమ్మెల్యేలు వ్యక్తిగతంగా చేస్తున్న మంచిని కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీ చేపట్టిన ఇంటింటికీ కార్యక్రమం హిట్ అయిందన్నారు. వచ్చే ఏడాది కూడా ఈ కార్యక్రమం మరోసారి సాగుతుందన్నారు. ఎన్నికల లోగా.. మూడు సార్లయినా.. ప్రతి మంత్రి, ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ తిరిగేలా ప్రజలకు మంచిని వివరించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.

# బొత్స కోటలో మొదలైన ప్రకంపనలు.. టెన్షన్ లో పెద్దాయన!

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ సీనియర్ నేత, మండలిలో విపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణకు సొంత నియోజకవర్గం చీపురుపల్లిలో రాజకీయం గట్టి సవాల్ విసురుతోందని అంటున్నారు. చీపురుపల్లి నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, దాదాపు 15 ఏళ్లపాటు మంత్రిగా పనిచేసిన బొత్స ఇప్పుడు తన రాజకీయ జీవితంలోనే ఎన్నడూ లేనంత విధంగా తిరుగుబాటు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ముందుగా మేనల్లుడు చిన్న శ్రీను ఇచ్చిన షాక్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటుండగా, ఇప్పుడు కేడర్ కూడా బొత్సకు బైబై చెప్పేస్తుండటం హాట్ టాపిక్ అవుతోంది.విజయనగరం జిల్లా చీపురుపల్లి బొత్స సొంత నియోజకవర్గం. ఇక్కడ నుంచి ఆయన మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2004, 2009, 2019ల్లో ఎమ్మెల్యేగా గెలిచిన బొత్స ఆ మూడు సార్లు మంత్రి పదవి దక్కించుకున్నారు. అమాత్య పదవితో జిల్లాలో తిరుగులేని ఆధిపత్యం చెలాయించడంతోపాటు రాష్ట్రస్థాయి నాయకుడిగానూ ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి ఉత్తరాంధ్రలో మిగిలిన నాయకులు అందరికంటే ఎక్కువగా ప్రచారం దక్కించుకున్నారు. ఇక వైసీపీ చేరిన తర్వాత కూడా బొత్స హవాకు ఎదురు ఉండేది కాదని చెబుతున్నారు.2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత 2015లో వైసీపీలో చేరిన బొత్స జిల్లాలో తన సొంత సామ్రాజ్యాన్ని మరింతగా విస్తరించుకున్నారని చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఉంటే.. విజయనగరం జిల్లాలో మాత్రం బొత్స పార్టీ అన్నట్లుగా రాజకీయాలు నడిపారు. ఈ క్రమంలోనే ఉత్తరాంధ్రపైనా పట్టుసాధించి గత ఎన్నికల్లో ఓడిపోయినా ఎమ్మెల్సీ సీటు దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు స్థానిక ఎన్నికల ముందు బొత్స పూర్తిగా ఎదురుగాలి అనుభవిస్తున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తన కుమార్తెకు జడ్పీ చైర్మన్ పదవి అంటూ ఆయన చేసిన ప్రకటనతో మేనల్లుడు చిన్న శ్రీను వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిపోగా, ఇప్పుడు బొత్స అనుచరులు కూడా చిన్న శ్రీను వెంట నడుస్తామని



రాజీనామా ప్రకటనలు చేస్తుండటం ప్రకంపనలు రేపుతోందని చెబుతున్నారు.జడ్పీ మాజీ చైర్మన్ చిన్నశ్రీనుకు మద్దతుగా వైసీపీకి చెందిన ఐదుగురు జడ్పీటీసీ మాజీ సభ్యులు ఒకేసారి వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించగా, ఆదివారం బొత్స సొంత నియోజకవర్గంలోని మెరకముడిదాం మండలంలో దాదాపు 13 గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పార్టీతో తెగతెంపులు చేసుకుంటున్నట్లు ప్రకటించారు. వీరి రాజీనామాతో ఆయా గ్రామాల్లో వైసీపీ తరపున పోటీచేయడానికి సరైన నాయకుడు లేని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఇదేవిధంగా గరివిడి, గుర్ల, చీపురుపల్లి మండలాల్లో కూడా త్వరలో రాజీనామాలు ఉంటాయని చెబుతున్నారు.ఇలా సొంత నియోజకవర్గంలో బొత్స పునాదులు కదిలేలా పావులు కదుపుతున్న చిన్న శ్రీను జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లోనూ తన అనుచరులను టీడీపీలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం రాజకీయాన్ని మరింత వేడెక్కిస్తోంది. ముఖ్యంగా తన మేనమామలు అయిన బొత్స సత్యనారాయణతోపాటు ఆయన సోదరుడు బొత్స అప్పలనరసయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న చీపురుపల్లి, గజపతినగరం నియోజకవర్గాల్లో వైసీపీ నుంచి భారీ వలసలు ఉండేలా చిన్నశ్రీను పాచికలు వేస్తుండటమే హాట్ టాపిక్ అవుతోంది. చిన్న శ్రీను దూకుడుకి బొత్స కళ్లెం వేయాలని, లేనిపక్షంలో వైసీపీ పార్టీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కార్యకర్తలు కోరుకుంటున్నారు. అటు బొత్స కూడా నష్టనివారణకు ఎన్నడూ లేనివిధంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని చెబుతున్నారు. ఏదిఏమైనా అధికార పార్టీలో చేరడంతో చిన్నశ్రీనుకు అన్నివిధాలా కలిసివస్తుందని చెబుతున్నారు.

# మెగా బ్యాక్ స్టెప్...

**కడప, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా కొమ్మూరు సమీపంలో ప్రముఖ మౌలిక వసతుల కల్పన సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌కు కేటాయించిన భారీ 2,000 మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరమైన, భౌగోళికపరమైన అడ్డంకుల దృష్ట్యా ఈ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో చేపట్టడం సాధ్యం కాదని, అందువల్ల ప్రాజెక్ట్ కేటాయింపును రద్దు చేయాలని స్వయంగా మేఘా సంస్థే ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేయడంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 2022-2023 కాలంలో రాష్ట్రంలో భారీ ఎత్తున పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేశారు. పర్యావరణహిత హరిత ఇంధన నిల్వ విధానంలో భాగంగా అన్నమయ్య జిల్లా సంబేపల్లి పరిసర ప్రాంతాల్లోని కొమ్మూరు వద్ద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను న్యూ , రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా మేఘా సంస్థకు కేటాయించారు. భారీ ఎత్తున పెట్టుబడులు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయనే ప్రచారంతో నాడు అనుమతులు వేగంగా మంజూరైనప్పటికీ.. ప్రాథమిక సర్వే దశలోనే అసలైన పర్యావరణ చిక్కులు తెరపైకి వచ్చాయి.ప్రాజెక్టు రద్దుకు గల ప్రధాన సాంకేతిక, పర్యావరణ కారణాలను పరిశీలిస్తే.. ప్రతిపాదిత కొమ్మూరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ అత్యంత సున్నితమైన పర్యావరణ పరిధిలోకి వస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం గుర్తించిన ఎగువ, దిగువ జలాశయాలు , ప్రసార మార్గాలు నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ విస్తరణ ప్రాంతాలు, పరిసర అటవీ శ్రేణులు, శ్రీ లంకమల్లేశ్వర వన్యప్రాణి అభయారణ్యం పరిధిలోకి వస్తున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం పులుల సంరక్షణ కేంద్రాలు, రక్షిత అటవీ ప్రాంతాల్లో ఇంతటి భారీ తవ్వకాలు, సొరంగాల నిర్మాణం, జల నిల్వలకు అనుమతులు లభించడం దాదాపు అసాధ్యం. తీవ్రమైన అటవీ, వన్యప్రాణి ఆంక్షల వల్ల ప్రాజెక్ట్ సాధ్యపడదని మేఘా సంస్థ నిర్ధారించుకుంది.జాతీయ వన్యప్రాణి బోర్డు నుంచి క్లియరెన్సులు సాధించడం సాధ్యం కాకపోవడం, చట్టపరమైన వివాదాలు తలెత్తే ముప్పు ఉండటంతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేమని మేఘా సంస్థ చేతులెత్తేసింది. ఈ మేరకు సంస్థ చేసిన అభ్యర్థనను క్షుణ్ణంగా పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం.. కేటాయింపులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కాగితాలపై ఎలాంటి క్షేత్రస్థాయి పర్యావరణ అధ్యయనాలు చేయకుండా గత ప్రభుత్వ హయాంలో గుడ్డిగా అనుమతులు ఇవ్వడం వల్లే ఇప్పుడు ప్రాజెక్టులు అర్ధాంతరంగా రద్దవుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**దాల్మియాకు భూ కేటాయింపులు**

రాయలసీమ పారిశ్రామిక హబ్‌గా మారుతున్న వైఎస్సార్ కడప జిల్లాలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం, కడప జిల్లాలో ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ 'దాల్మియా సిమెంట్స్' భారీ విస్తరణ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో

భాగంగా పరిశ్రమ విస్తరణకు అవసరమైన 250 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.మైలవరం మండలం చిన్నకొమ్మర్ల గ్రామ పరిధిలో ఉన్న దాల్మియా సిమెంట్స్ ప్లాంట్ విస్తరణకు ఈ భూమిని కేటాయించారు. అయితే ఈ కేటాయింపుల్లో ప్రభుత్వం అత్యంత పారదర్శక విధానాన్ని అవలంబించింది. సాధారణంగా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు కాకుండా, వాస్తవ ఖరీదు ప్రాతిపదికన మాత్రమే ఈ 250 ఎకరాల భూమిని సంస్థకు బదిలీ చేయడం విశేషం. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తూనే, ప్రభుత్వ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ భూ కేటాయింపు మరియు కొత్త యూనిట్ స్థాపనతో దాల్మియా సిమెంట్స్ తన వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకోనుంది. ప్రస్తుతం ఉన్న 7.23మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యం) నుండి ఏకంగా 9.60 కు ఉత్పత్తిని పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. దీంతో ఈ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే దాల్మియా గ్రూప్‌నకు చెందిన అత్యంత పెద్ద ఇంటిగ్రేటెడ్ ప్యాక్టరీగా రూపాంతరం చెందబోతోంది.

# జగన్ మరో పరామర్శయాత్ర.. పోలీసులు ఏమన్నారంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్.. ఇటీవల కాలంలో తన పార్టీ నాయకులను పరామర్శించేందుకు బయటకు వస్తున్నారు. వివిధ కేసుల్లో చిక్కుకుని జైలు జీవితం గడుపుతున్న వారిని ఆయన పలకరిస్తున్నారు. అయితే ఈ పరామర్శలు.. యాత్రగా మారుతున్నాయి. అదేసమయంలో బలప్రదర్శనగా కూడా మారుతున్నాయి. దీంతో జగన్ యాత్రలకు వచ్చే వారిని నియంత్రించడం.. పోలీసులకు కూడా సవాల్‌గా మారుతోంది. దీంతో అనుమతులు కూడా ఇవ్వడం లేదు. ఇక, తాజాగా జగన్ మరో పరామర్శయాత్రకు రెడీ అయ్యారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు కాకుమాను రాజశేఖర్ ఇటీవల మృతి చెందారు. విజయవాడ లో వైసీపీ నేతలు నిర్వహించిన డీఎస్సీ-2025పైనిరసనలో ఆయన కూడా పాల్గొన్నారు. అనంతరం.. ఇంటికి వెళ్లిన తర్వాత.. గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ ఘటన జరిగి రెండు మూడు రోజులు అయిపోయింది. అయితే.. తాజాగా రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ రెడీ అయ్యారు. దీనికి సంబంధించి ప్రకాశం ఎస్పీకి నాయకులు వినతి ఇచ్చారు.

**షరతులు ..**

వైసీపీ అధినేత జగన్.. మంగళవారం ఉదయం ఒంగోలు వచ్చి.. కాకుమాను కుటుంబాన్ని పరామర్శించేందుకు పోలీసులు ఓకే చెప్పారు. అయితే.. ఎలాంటి ర్యాలీలు, ప్రదర్శనలు.. చేయడానికి వీల్లేదన్నారు. అలాగే.. బ్యానర్లు, ప్లకార్డులు బైక్ ర్యాలీలు చేయరాదని కూడా తేల్చి చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే.. కేసులు తప్పవని హెచ్చరించారు. అయితే.. ఇప్పటివరకు జగన్ చేసిన యాత్రలను గమనిస్తే.. పోలీసులు ఆంక్షలు విధించడం.. నాయకులు ఉల్లంఘించడం కామనైపోయిందన్న విషయం తెలిసిందే.

**ఎవరీ కాకుమాను?**

వైసీపీ హయాంలో కాకుమాను రాజశేఖర్.. ఆంధ్రప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశా రు. ఇటీవలి వరకు వైసీపీ రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షుడిగా, పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిం చారు. ఈ నెల 22న విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద డీఎస్సీ పై వ్యతిరేకంగా చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నా రు. అనంతరం. . ఆయన గుండెపోటుతో మృతి చెందారు. పార్టీలో సీనియర్ నేతగానే కావడంతో.. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నియోజకవర్గం అభ్యర్థిగా కూడా ఆయన పేరు పరిశీలనలో ఉందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

## వైసీపీ ట్రాప్ లో లోకేశ్...

**రాజమండ్రి, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ చుట్టూ జరుగుతున్న రాజకీయ పోరు తీవ్ర స్థాయికి చేరింది. ఈ అంశం వెనుక వైసీపీ రాజకీయ అస్త్రాలు, వ్యూహాలు ఉన్నాయనే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ లక్ష్యంగా మరియు మిత్రపక్షాలైన టీడీపీ-బీజేపీ-జనసేన మధ్య సమతుల్యతను దెబ్బతీసే విధంగా ఈ వివాదాన్ని సజీవంగా ఉంచేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నారా లోకేశ్ లక్ష్యంగా వ్యూహంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేసింది. అయితే, నియామకాలు పూర్తయిన తర్వాత ఈ ప్రక్రియలో, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా, పేపర్ లీకేజీ మరియు టెట్ అర్హతలలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ ఆరోపిస్తోంది. గవర్నర్ కు కూడా ఫిర్యాదు చేశారు. ఎన్ని కేసులు పెట్టినా యుద్ధం ఆగదని జగన్ స్పష్టం చేయడంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎదుట టీడీపీని పలుచన చేయాలని భావిస్తున్నట్లుంది.. విద్యా శాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేశ్ ను నేరుగా టార్గెట్ చేయడం ద్వారా ఆయన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీయడం వైసీపీ ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది.ఈ వ్యవహారంపై లోకేష్ రాజీనామా చేయాలని, సీబీఐ దర్యాప్తు జరిపించాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ ఎదుట టీడీపీని పలుచన చేసే వ్యూహమా?రాజకీయ విశ్లేషకుల ప్రకారం, వైసీపీ ఈ అంశాన్ని ఇంత పెద్ద ఎత్తున లేవనెత్తడం వెనుక కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దల దృష్టిని ఆకర్షించే వ్యూహం కూడా ఉండవచ్చు. పరిపాలనా లోపాలను ఎత్తిచూపడంతో అవినీతి రహిత, పారదర్శక పాలన అందిస్తామని కేంద్రానికి హామీ టీడీపీ ఇచ్చింది. రాష్ట్రంలో మొదటి పెద్ద రిక్రూట్‌మెంట్‌లోనే అక్రమాలకు పాల్పడిందనే ఇంప్రెషన్‌ను బీజేపీ హైకమాండ్ ముందు ఉంచాలని వైసీపీ భావిస్తుండవచ్చు.అందుకే మెగా డీఎస్సీని వదలకుండా పట్టుకుని బీజేపీ దృష్టిలో లోకేశ్ ను పలుచన చేస్తే ఆ ప్రభావం కూటమిపై పడుతుందని వైసీపీ అంచనా వేస్తున్నట్లు అనిపిస్తుంది. రాష్ట్ర దర్యాప్తు సంస్థలపై నమ్మకం లేదని, కేవలం సీబీఐ విచారణ ద్వారానే నిజాలు బయటపడతాయని జగన్ పదే పదే ట్వీట్లు మరియు ప్రెస్ మీట్ల ద్వారా ఒత్తిడి పెంచుతున్నారు. దీని ద్వారా కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య, ముఖ్యంగా టీడీపీ-బీజేపీ బంధంలో ఒక రకమైన ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించవచ్చనేది విపక్షాల అంతర్గత అంచనాగా కనిపిస్తోంది. గత వైసీపీ హయాంలో సరైన ఉద్యోగ నోటిఫికేషన్లు రాలేదనే అసంతృప్తి నిరుద్యోగుల్లో ఉందనే విమర్శలను కౌంటర్ చేయడానికి ఈ అంశం ఉపయోగపడుతుందని వైసీపీ భావిస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటైన మెగా డీఎస్సీపై 'అక్రమాల మరక' వేయడం ద్వారా మైలేజ్ పొందాలని ప్రతిపక్షం భావిస్తోంది. నిరుద్యోగ యువతలో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని సడలించేలా ప్రచారం చేయడం కూడా ఇందులో భాగమే. వైసీపీ చేస్తున్న ఆరోపణలను అధికార టీడీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇదంతా కేవలం "దుష్ప్రచార వ్యూహం" అని కొట్టిపారేస్తోంది. మరి బీజేపీ దృష్టిలో టీడీపీని పలుచన చేయాలన్న వైసీపీ వ్యూహం ఎంత మేరకు పలుచన చేస్తుందన్నది చూడాలి.

# గ్రామకంఠం భూములపై సీఆర్డీఏ క్లారిటీ.. మినహాయింపులకు కటాఫ్ తేదీ ఇదే

**విజయవాడ, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఏపీ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠం మినహాయింపులపై సీఆర్డీఏ శనివారం స్పష్టత ఇచ్చింది. 08-12-2014ను కటాఫ్ తేదీగా నిర్ణయించి.. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయింపునకు పరిశీలన చేసినట్లు తెలిపింది. గ్రామ నివాస ప్రాంతానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని సీఆర్డీఏ తెలిపింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించినట్లు సీఆర్డీఏ తెలిపింది. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు పేర్కొంది. రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. తాజా అప్లికేషన్లు, అభ్యంతరాలను జేసీ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి ఖరారు చేస్తుందని సీఆర్డీఏ ఓ ప్రకటనలో తెలిపింది. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం అన్ని ప్రయోజనాలు అందిస్తామని తెలిపింది. విజయవాడలో దశాబ్దాల నాటి ఇళ్ల పట్టాల సమస్యకు ఏపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించింది. పేదల సొంతింటి కలకు భరోసా కల్పించేందుకు రెడీ అయింది. విశాఖలో 28,445 కుటుంబాలకు పట్టాలిచ్చిన తరహాలో ఈనెల 30న విజయవాడలో మరో భారీ కార్యక్రమం చేపట్టనుంది. 24,057 కుటుంబాలకు రూ.9,800 కోట్ల విలువైన భూమిపై క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం చంద్రబాబు అందించనున్నారు. ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చనున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీతో ఒక్కో కుటుంబానికి సుమారు రూ.40 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ప్రయోజనం చేకూరనుంది. తమ ఇళ్లకు శాశ్వత హక్కులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు కోరుతున్నారు. వారి కల సాకారం నేడు సాకారం కానుంది. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీ జరగనుంది. మొత్తం 15 మండలాల్లోని 617 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 29.86 లక్షల చదరపు గజాల స్థలాలపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయనుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# "2 వేలు ట్రాన్స్‌ఫర్ చేసేవారు.. 80 పైసలు కట్టలేరా?"




నిజం!.. ఈ ప్రశ్న సాధారణ ప్రజల నుంచే కాదు.. తాజాగా సుప్రీంకోర్టు కూడా సంధించింది. ఆన్‌లైన్, డిజిటల్ మాధ్యమాల ద్వారా చేసే నగదు బదిలీల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల చార్జీలు విధించింది. ఆన్‌లైన్ విధానం.. అంటే నెఫ్ట్, ఆర్టీజీఎస్ ద్వారా జరిగే చెల్లింపులకు ఇప్పటికే చార్జీలు ఉండగా.. తాజాగా యూపీఐ ద్వారా అంటే.. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం సహా ఇతర డిజిటల్ మాధ్యమాల్లో జరిగే చెల్లింపులకు కూడా.. చార్జీలు విధించింది. వెయ్యి రూపాయల బదిలీకి 40 పైసల చొప్పున విధించింది.దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం వివరణ కూడా ఇచ్చింది. ఇది సాధారణ ప్రజలపై భారం మోపడానికి కాదని.. వ్యాపార వేత్తలకు , పారిశ్రామిక బదిలీలకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొంది. అయినప్పటికీ.. దీనిని మెజారి టీ ప్రజలు అంగీకరించడం లేదు. మరోవైపు.. సోషల్ మీడియాలో.. 2 వేల రూపాయ లు ట్రాన్స్‌ఫర్ చేస్తే.. 80 పైసలు చెల్లించలేరా? అనే ప్రశ్నలు కూడా వస్తున్నాయి. దీనికి మరో కౌంటర్ ఏంటంటే.. ఇప్పుడు వెయ్యికి 40 పైసలేనని.. రాబోయే రోజుల్లో ఇది ఎంత పెరిగినా భరించాల్సి ఉంటుందన్న భయాలు ఉన్నాయి.

ఇదిలావుంటే.. యూపీఐ ట్రాన్సాక్షన్స్‌పై రుసుము విధించడాన్ని తప్పుబడుతూ.. పారిశ్రామిక వర్గాలు, ఇతర వ్యాపార వర్గాలు సుప్రీంకోర్టు ఆశ్రయించాయి. ఈ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై తాజాగా సోమవారం విచారణ జరిపిన కోర్టు.. "2 వేలు ట్రాన్స్‌ఫర్ చేసేవారు.. 80 పైసలు కట్టలేరా?" అని ప్రశ్నించింది. అంతేకాదు.. యూపీఐ ట్రాన్స్‌ఫర్‌లపై ఎండీఆర్ చార్జీలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నగదు బదిలీ విషయంలో పారదర్శకత కోసమే ఈ విధానం తెచ్చామన్న కేంద్రం వాదనతో సానుకూలత వ్యక్తం చేసింది.మరోవైపు.. అక్టోబర్ 15 నుంచి ఎండీఆర్ విధించాలన్న నిర్ణయం అమల్లోకి రానుంది. దీనిని సవాల్ చేసిన నేపథ్యంలో అఫిడఫిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ, ఎన్‌పీసీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇక, ఈ విధానాన్ని రద్దు చేయకపోతే.. వచ్చే నెల 2న దేశవ్యాప్తంగా సమ్మె చేస్తామని వ్యాపారులు ప్రకటించారు. మరోవైపు.. డిజిటల్ ట్రాన్సాక్షన్లను కూడా బంద్ చేయనున్నట్టు వెల్లడించారు.

# క్యాంపస్‌లో దారుణాలు.. మత్తులో ముంచి.. రెండేళ్ల తర్వాత వెలుగులోని సంచలన నిజాలు




అమెరికాలోని ప్రముఖ ఐవీ లీగ్ విద్యాసంస్థ కార్నెల్ యూనివర్సిటీకి చెందిన ఒక పాత ఘటన మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెండేళ్ల క్రితం క్యాంపస్‌లోని ఫ్రాటర్నిటీ హౌస్‌లో ఒక విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడికి సంబంధించి తాజాగా దాఖలైన సివిల్ దావా ఈ వ్యవహారాన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది. యూనివర్సిటీ అంతర్గత విచారణ తీరు.. క్రిమినల్ కేసులు నమోదు కాకపోవడం.. బాధితురాలు చేసిన సంచలన ఆరోపణలు ఇప్పుడు క్యాంపస్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

**పార్టీలో మత్తు ఇచ్చి దాడి.. సోషల్ మీడియా సందేశాలు**

బాధితురాలు కోర్టుకు సమర్పించిన దావా వివరాల ప్రకారం.. 20 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు కార్నెల్‌లోని ఒక ఫ్రాటర్నిటీ హౌస్‌లో ఉన్న స్నేహితుడిని కలిసేందుకు ఆమె వెళ్లింది. అక్కడ తనకు మత్తు పదార్థం ఇచ్చి.. పలువురు విద్యార్థులు తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని ఆరోపించింది. తాను స్పృహ లేని స్థితిలో ఉన్న సమయంలో ఫ్రాటర్నిటీ ఆన్‌లైన్ గ్రూప్‌లో కొందరు అభ్యంతరకర సందేశాలు పంపుకున్నారని.. ఆ సందేశాలను చూసి మరికొందరు వచ్చి తనపై దాడి చేశారని పేర్కొంది. ఈ డిజిటల్ ఆధారాలు, సోషల్ మీడియా మెసేజ్‌లు ఇప్పుడు కేసులో అత్యంత కీలకమైన అంశాలుగా మారాయి.

**అంతర్గత చర్యలు.. క్రిమినల్ కేసు లేకపోవడంపై ప్రశ్నలు**

సంఘటన జరిగిన కొన్ని వారాల తర్వాత బాధితురాలు యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం సంస్థాగతంగా విచారణ చేపట్టిన కార్నెల్ యాజమాన్యం.. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు విద్యార్థులలో కేవలం ఇద్దరిపైనే బహిష్కరణ వేటు వేసింది. మిగిలిన వారికి సస్పెన్షన్, వర్క్‌షాప్‌లకు హాజరుకావడం, వ్యాసాలు రాయడం వంటి తేలికపాటి చర్యలతో సరిపెట్టిందని బాధితురాలి తరపు న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. మరోవైపు టాంప్‌కిన్స్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ కార్యాలయం ఈ ఘటనపై దర్యాప్తు నిర్వహించినప్పటికీ క్రిమినల్ అభియోగాలు మోపేందుకు తగిన ఆధారాలు లభించలేదని స్పష్టం చేసింది. అయితే ప్రాసిక్యూటర్లు క్రిమినల్ కేసుకు ఆధారాలు సరిపోవని చెప్పిన నేపథ్యంలో బాధితురాలు నష్టపరిహారం కోరుతూ సివిల్ కోర్టును ఆశ్రయించింది.

**యూనివర్సిటీ బాధ్యతపై రేగుతున్న కొత్త చర్చ**

ఈ దావా కేవలం వ్యక్తిగత ఆరోపణలకే పరిమితం కాకుండా విద్యార్థుల భద్రత విషయంలో యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యాన్ని కూడా వేలెత్తి చూపుతోంది. ఒప్పంద ఉల్లంఘన, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి అంశాలపై కార్నెల్ యూనివర్సిటీతో పాటు ఆరోపణలు ఉన్న ఫ్రాటర్నిటీ సభ్యుల నుండి పరిహారం కోరుతోంది. ఈ పరిణామాలు విద్యాసంస్థల్లో లైంగిక వేధింపుల ఫిర్యాదుల నిర్వహణ, పారదర్శక విచారణ.. సంస్థాగత బాధ్యతలపై సరికొత్త చర్చకు దారితీశాయి. ప్రస్తుతం ఈ సివిల్ దావా కోర్టు విచారణలో ఉంది.

# విశాఖకు మెట్రో వైభవం...కేంద్రం గ్రీన్ సిగ్నల్



విశాఖ ఏపీలో అతి పెద్ద నగరం. ఇపుడు ఆ నగరం మెడలో మణి హారంగా ఒక అద్భుతమైన ప్రాజెక్ట్ రాబోతోంది. దశాబ్దాల విశాఖ వాసుల కలలు నిజం అవుతున్నాయి. విశాఖ నానాటికీ ఎదుగుతున్న నగరం. ఈ రోజున పాతిక లక్షల దాకా జనాభా ఉంది. రేపటి రోజున అది రెట్టింపు కానుంది. ఇప్పటికే ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకున్న నగరానికి భారీ ఉపశమనంగా మెట్రో రైలు ప్రాజెక్ట్ రాబోతోంది. కేంద్ర ప్రభుత్వం విశాఖ మెట్రో రైలు కూత పెట్టేందుకు పచ్చ జెండా ఊపేసింది. దీంతో అతి పెద్ద ముందడుగు పడింది అని అంటున్నారు.

**మూడు కారిడార్లుగా :**

ఇదిలా ఉంటే విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అతి ముఖ్యమైన ఘట్టం పూర్తి అయింది అని భావిస్తున్నారు. మూడు కారిడార్లుగా చేపట్టబోయే ఈ ప్రాజెక్ట్ కోసం మొత్తం అంచనా వ్యయంగా సుమారు రూ. 11 వేల 488 కోట్ల రూపాయల బడ్జెట్ తో ఖర్చు చేయనున్నారు. ఇక మొత్తం దూరం చూస్తే 46.22 కిలోమీటర్లు ఉండబోతోంది. అలాగే మొత్తం 43 మెట్రో స్టేషన్లు ఉండబోతున్నాయి. ఇక మెట్రో కారిడార్లు మూడు ఉంటాయని చెబుతున్నారు.

**నగరాన్ని కలుపుతూ :**

విశాఖ మహా నగరాన్ని కలుపుతూ మెట్రో రైలు ప్రాజెక్ట్ డిజైన్ చేశారు. అలా మూడు కారిడార్లతో నిర్మాణం జరగబోతోంది. ఇందులో మొదటి లైన్ చూస్తే కూర్మన్నపాలెం నుండి కొమ్మాది జంక్షన్ వరకు ఉండబోతోంది. దాని దూరం 34.4 కిలోమీటర్లుగా నిర్ణయించారు. ఇక స్టేషన్లు 29 గా ఉంటాయి.రెండవ లైన్ గురుద్వారా నుండి పాత పోస్టాఫీసు వరకు ఉంటుంది. దాని దూరం 5.07 కిలో మీటర్లు, ఈ కారిడార్ లో స్టేషన్లు ఆరు దాకా ఉంటాయి. మూడవ లైన్ తాడిచెట్లపాలెం నుండి చినవాల్తేరు వరకు ఉంటుంది. దాని దూరం 6.75 కిలో మీటర్లు గా ఉంది. స్టేషన్లు ఏడు ఇక్కడ వస్తాయి.

**భోగాపురం దాకా :**

ఇదిలా ఉంటే ప్రస్తుతం కేంద్రం ఆమోదించిన ఈ మెట్రో రైలు ప్రాజెక్టు చూస్తే రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఆధారంగా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతో ఈ డీపీఆర్ లో కొమ్మాది దాకానే ఉండబోతోంది. భవిష్యత్తులో దీనిని మరింతాగ పొడిగించి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం దాకా మెట్రో రైలు నడిచే అవకాశం ఉంది. ఏది ఏమైనా ఈ మెట్రో రైలు ప్రాజెక్ట్ కనుక పట్టాలు ఎక్కితే లక్షలాది మంది ప్రజలకు ప్రయాణం సుఖవంతంగా వేగవంతంగా అతి తక్కువ ఖర్చుతో సాగుతుంది. అంతే కాదు ఏ మూల నున్న వారు అయినా నగరంతో నేరుగా అనుసంధానం అవుతారు. తమ ఉపాధి అవకాశాలను మరింతంగా పెంచుకుంటారు. నగర ప్రగతికి కూడా ఇది ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.

# అరుదైన పోలీస్.. వైరల్ అవుతున్న నున్న సీఐ అలీ వీడియోలు



స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆందోళనల సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తూ కుప్పకూలిన సీఐ షేక్ అహ్మద్ ఆలీ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విధి నిర్వహణలో ఆయన మరణించగా, ఆందోళనల సందర్భంగా తోపులాట జరిగిందని, ఆ సమయంలో ఒత్తిడికి గురైన సీఐ అస్వస్థతకు గురయ్యారని కానిస్టేబుల్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. మరోవైపు సీఐ అలీ చివరి క్షణాలలో గడిపిన వీడియోలతోపాటు ఆయన గతంలో విధి నిర్వహణలో ఉండగా ఎలా పనిచేసేవారనే విషయాన్ని కళ్లకు కడుతూ మరికొన్ని వీడియోలు ఇంటర్నెట్ లో హల్ చల్ చేస్తున్నాయి.

ఏలూరు జిల్లా దెందులూరుకు చెందిన అహ్మద్ అలీ 1996లో సబ్ ఇనస్పెక్టరుగా పోలీసు విధుల్లో చేరారు. సర్వీసులో ఎక్కువ కాలం తూర్పు గోదావరి జిల్లాలోనే పనిచేశారని చెబుతున్నారు. సీఐగా ప్రమోషన్ వచ్చిన తర్వాత విజయవాడ కమిషనరేటుకు వచ్చిన ఆయన నగరంలోని పలు పోలీసుస్టేషన్లలో సేవలు అందించారని అంటున్నారు. త్వరలో ఏసీపీగా ప్రమోషన్ వస్తుందని అనుకుంటుండగా, ఇలా జరిగిందని సహచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక విధి నిర్వహణలో సీఐ అహ్మద్ ఆలీ పనితీరును మెచ్చిన పలువురు అధికారులు ఆయన మరణంపై విచారం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

సాధారణంగా పోలీసు శాఖలో సిబ్బంది, అధికారులతో ప్రశంసలు అందుకునే అధికారులు బహు అరుదుగా ఉంటారని చెబుతారు. పోలీస్ అంటేనే ఎక్కడో ఒక చోట, ఏదో ఒక సమయంలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేయాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. కానీ, సీఐ అహ్మద్ ఆలీ విషయంలో ఇటువంటి కామెంట్లు ఏవీ కనిపించడం లేదని అంటున్నారు. అంతేకాకుండా ఆయన మరణించారని తెలిసిన వెంటనే గతంలో సీఐ ఆలీ బదిలీ అయినప్పుడు తోటి సిబ్బంది సత్కరించడమే కాకుండా, తమ భుజాలపై కూర్చోబెట్టుకుని వాహనంపై ఎక్కించి వీడ్కోలు పలికిన దృశ్యాలు సోషల్ మీడియాలో తెగ ఆకర్షిస్తున్నాయి.

నున్న సీఐగా పనిచేస్తు మరణించిన అహ్మద్ ఆలీ ఇంతకుముందు నగరంలో కృష్ణలంక, గన్నవరం వంటి స్టేషన్లలో పనిచేశారని చెబుతున్నారు. ఆయా పోలీసుస్టేషన్లలో విధులు నిర్వహించడమంటేనే కత్తిమీద సవాల్ గా చెబుతున్నారు. ఇటీవల కృష్ణలంకలో చోటుచేసుకున్న ఒక ఉదంతంతోపాటు గన్నవరం సీఐపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు చేసిన ఆరోపణలు ఆయా స్టేషన్లలో విధి నిర్వహణ సీఐలకు ఎంత సమస్యాత్మకమో చెబుతాయని అంటున్నారు. కానీ, సీఐ అహ్మద్ ఆలీ ఆ రెండు చోట్ల ప్రజలు, ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకునేలా పనిచేశారని సిబ్బంది చెబుతున్నారు.సీఐ ఆలీ మరణించారని తెలిసిన వెంటనే రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. ఆలీ ఒక పోలీసుగా ఎంతటి సమర్థతతో పనిచేశారో వివరిస్తూ నివాళులర్పించారు. ఇక విజయవాడ నగరంలో ఒక పోలీసుస్టేషన్ నుంచి బదిలీపై వెళు తున్న సమయంలో సహచర సిబ్బంది పూలు జల్లుతూ వీడ్కోలు పలకడమే కాకుండా, సీఐ ఆలీని తమ భుజాలపై మోసి జేజేలు కొట్టడం, రాత్రిపూట విధి నిర్వహణలో ఉండగా శాంతిభద్రతల విషయంలో ఎంతటి అప్రమత్తంగా వ్యవహరించేవారో తెలియజేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.

# బాపట్ల జిల్లా పాలిటిక్స్ హాటా.. స్వీటా.. ?




రాష్ట్రంలోని కీలకమైన బాపట్ల జిల్లాలో మండలాలు, నియోజకవర్గాల వారీగా రాజకీయాలు కూటమి పార్టీలు, వైసీపీ మధ్య హోరాహోరీగా సాగుతున్నాయి. 2024 ఎన్నికల్లో కూటమి క్లీన్ స్వీప్ చేయడంతో ఇక్కడ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ఆధిపత్యం నడుస్తోంది.ముఖ్యంగా మండలాల వారీగా పరిస్థితిని గమనిస్తే.. టీడీపీకి ఎక్కువగా ఎడ్జ్ కనిపిస్తోంది. బాపట్ల నియోజకవర్గంమండలాల విషయానికి వస్తే.. బాపట్ల, పిట్టలవానిపాలెం, కర్లపాలెం ఉన్నారు.

ప్రస్తుతం ఇక్కడ టీడీపీకి చెందిన వేగేశ్న నరేంద్ర వర్మ ఎమ్మెల్యేగా ఉన్నారు. గతంలో రెండుసార్లు గెలిచిన వైసీపీ అభ్యర్థి కోన రఘుపతిపై ఆయన భారీ మెజారిటీతో విజయం సాధించారు. బాపట్ల రూరల్, పట్టణ ప్రాంతాల్లో మత్స్యకారులు, ఎస్సీ, బీసీ ఓటర్ల సంఖ్య ఎక్కువ. ఇసుక భూముల వ్యవహారాలు, స్థానిక సాగునీటి సమస్యలపై ఇక్కడ రాజకీయాలు నడుస్తుంటాయి. ప్రస్తుతం ఎమ్మెల్యే కు మంచి ఫాలో యింగ్ ఉండడంతో స్థానికంలో తిరుగులేదని అంటున్నారు.జిల్లాలోని రేపల్లె నియోజకవర్గంలో రేపల్లె, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి ఉన్నాయి. ఇక్కడ సీనియర్ టీడీపీ నేత, మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరుస విజయాలతో ఈ మండలాలపై టీడీపీ గట్టి పట్టు సాధించింది. నిజాంపట్నం వంటి తీరప్రాంత మండలాల్లో మత్స్యకారుల ఓట్లు డిసైడింగ్ ఫ్యాక్టర్. నగరం, చెరుకుపల్లి మండలాల్లో వ్యవసాయ అనుబంధ సమస్యలు, ఇటీవల వచ్చిన కొన్ని సీజనల్ వ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై ప్రతిపక్ష వైసీపీ విమర్శలు చేస్తోంది. అయినా.. అనగాని రాజకీయాలకు తిరుగులేదని చెబుతున్నారు.చీరాల నియోజకవర్గంలో చీరాల, వేటపాలెం మండలాలు ఉన్నాయి. చీరాలలో కమ్మ, యాదవ్, కాపు సామాజికవర్గాలు బలంగా ఉన్నాయి. ప్రస్తుతం కూటమి తరఫున ఇక్కడ గట్టి పట్టు ఉంది. చేనేత కార్మికులు ఎక్కువగా ఉండే చీరాల, వేటపాలెం మండలాల్లో నూలు సబ్సిడీలు, జీవనోపాధి సమస్యలు ఎప్పుడూ ప్రధాన రాజకీయ అజెండాగా ఉంటాయి. ప్రస్తుతం చేనేతలకు ఉచిత విద్యుత్,

పింఛన్లు వంటివి ప్రభావం చూపించే అవకాశం ఉంది.వేమూరు నియోజకవర్గంలో వేమూరు, చుండూరు, భట్టిప్రోలు, కొల్లూరు, అమృతలూరు మండలాలు ఉన్నాయి. ఇక్కడి నుండి టీడీపీ సీనియర్ నేత నక్కా ఆనంద్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దళిత సామాజిక వర్గ ఓటర్లు ఇక్కడ అత్యధికంగా ఉండటంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ఇక్కడ గట్టి పోటీ ఇస్తుంటుంది. లంక గ్రామాలు ఎక్కువగా ఉన్న కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో వరద ముంపు సమస్యలు, ఉపాధి హామీ పథకం అమలుపై రాజకీయ విమర్శలు-ప్రతివిమర్శలు ఉన్నాయి. ఇక్కడ టీడీపీకి ఒకింత గ్రాఫ్ తగ్గిందన్న టాక్ వినిపిస్తోంది.

పర్చూరు నియోజకవర్గంలో పర్చూరు, మార్టూరు, ఇంకొల్లు, చినగంజాం, కారంచేడు, యద్దనపూడి.మండలాలు ఉన్నాయి. టీడీపీ బలమైన క్యాడర్‌ను కలిగి ఉంది. యడ్లపాటి శ్రీనివాసరావు వంటి సీనియర్ల కాలం నుంచి ఇది టీడీపీకి కంచుకోటలాంటిది. ప్రస్తుతం కూటమి ఇక్కడ పట్టు నిలుపుకుంది. మార్టూరులో గ్రానైట్ పరిశ్రమల సమస్యలు, కారంచేడు, ఇంకొల్లు మండలాల్లో సాగునీటి ఎద్దడి రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి.అద్దంకి నియోజకవర్గంలో అద్దంకి, జే.పంగులూరు, సంతమాగులూరు, బల్లంకొండ, కొరిశపాడు మండలాలు ఉన్నాయి. టీడీపీకి మొదటి నుంచి మంచి పట్టు ఉంది. గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రవి ఘన విజయం సాధించారు. ఈయన హవా జోరుగా సాగుతోంది. బాపట్ల జిల్లాలోని 25 మండలాలలో ప్రస్తుతం అధికార కూటమి పట్టు బలంగా ఉంది. అయితే, మాజీ మంత్రి మెరుగు నాగార్జున నేతృత్వంలో ప్రతిపక్ష వైసీపీ క్షేత్రస్థాయిలో తిరిగి పుంజుకునేందుకు మండలాల వారీగా సమీక్షలు చేస్తూ ప్రజల్లోకి వెళ్తోంది.

# ‘హార్ట్ డే’: మీ గుండెకు ఎక్కువ ఆయుష్షునిచ్చే ఆహార అలవాట్లు, సూపర్ ఫుడ్స్ ఇవే!



గుండె... రక్తాన్ని పంప్ చేసే ఆర్గాన్ మాత్రమే కాదు. శరీర భాగాలన్నింటికీ ఆక్సిజన్, పోషకాల్ని అందించే సంజీవని కూడా. అందుకే గుండె బాగుంటే.. అవయవాలన్నీ బాగుంటాయి. కానీ, లైఫ్ స్టయిల్లో మార్పులు, స్ట్రెస్ కారణంగా చిన్నవయసులోనే గుండె జబ్బుల బారిన పడుతున్నారు చాలామంది. గుప్పెడంత గుండెని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి హార్ట్ స్పెషలిస్ట్ చెబుతున్న సలహాలివి.. పంచవ్యాప్తంగా చాలామందికి ముప్పై నలభైయ్యేళ్లకే గుండె జబ్బులు వస్తున్నాయి. దక్షిణాసియా దేశాలకి చెందిన ప్రజలకి జన్యుపరమైన లోపాల వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువని లండన్ లోని ఒక హార్ట్ ఎటాక్ సెంటర్ పరిశోధనల్లో తేలింది. మన దేశంలో చాలామంది చిన్న వయసులోనే హార్ట్ ఎటాక్, స్ట్రోక్, అథెరోస్క్లెరోసిస్ (రక్తనాళాల్లోఫ్యాట్ చేరడం) వంటి గుండె జబ్బులతో చనిపోతున్నారు. ఈ సమస్యలు చిన్నవయసులోనే రావడానికి కొన్ని కారణాలున్నాయి.

**ఇవీ కారణాలు**

గుండె జబ్బులకి కారణం లైఫ్ స్టయిల్. పనివేళల్లో మార్పులు, స్ట్రెస్, జంక్ ఫుడ్. ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్ట్ ఫుడ్ వంటివి ఎక్కువ తినడం వల్ల బరువుతో పాటు కొలెస్ట్రాల్ కూడా పెరుగుతుంది. స్ట్రెస్ వల్ల బిపి ఎక్కువ అవుతుంది. బిపి, కొలెస్ట్రాల్, లావు కారణంగా గుండె మీద ఒత్తిడి పడుతుంది. దాంతో రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం, గుండె కండరాలు దెబ్బతినడం వల్ల హార్ద్ టాక్, స్ట్రోక్ వంటివి వస్తాయి. రోజూ కొంచెంసేపైనా వ్యాయామం చేయకపోవడం, ఎక్కువ సేపు కూర్చొని పనిచేయడం వల్ల కూడా గుండె జబ్బుల ముప్పు పెరుగుతుంది.

**రివర్సిబుల్**

గుండె జబ్బులు చాలావరకు రివర్సిబుల్. అంటే... డైట్ రూల్స్ కచ్చితంగా పాటించడం, రోజూ ఎక్సర్సైజ్ చేయడం ద్వారా ఈ సమస్యల్ని తగ్గించుకోవచ్చు. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా (బ్లాక్స్) చూసుకోవచ్చు. హార్ట్ పేషెంట్స్ లో ఏర్పడిన బ్లాక్స్ తగ్గిపోయినట్లు అమెరికా రీసెర్చర్ల స్టడీల్లో తేలింది కూడా. గుండె జబ్బుల బారిన పడితే, జీవితాంతం మెడిసిన్స్ వాడాలని చెబుతారు డాక్టర్లు. అయితే, ఎవరైతే డైట్ రూల్స్ పాటించరో. ఎవరైతే ఎక్సర్సైజ్ చేయరో వాళ్లకి మెడిసిన్స్ వాడడం తప్ప వేరే దారి లేదు.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

గంటల తరబడి కూర్చొని పనిచేయడం గుండెని ప్రమాదంలోకి నెడుతుంది. కాబట్టి ఆఫీసు బ్రేక్ టైంలో కొంత దూరం నడవాలి..
స్ట్రెస్ తగ్గించుకోవాలి. రిలాక్స్ అయ్యేందుకు ఏదైనా హాబీ పెట్టుకోవాలి.
స్మోకింగ్, ఆల్కహాల్ మానెయ్యాలి
బరువు పెరగకుండా చూసుకోవాలి. ప్రొటీన్, హెల్టీఫ్యాట్స్ ఉన్న ఫుడ్ కి ప్రియారిటీ ఇవ్వాలి.
కార్డియో ఎక్సర్సైజ్ లు చేయాలి. జాగింగ్, వాకింగ్.. ఇవి రెండూ బెస్ట్ కార్డియో ఎక్సర్సైజ్.
రోజుకి ఒక్కపూట అయినా తాజా కూరగాయలు, పండ్లు తినాలి. బాదం, వాల్ నట్స్, చిరుధాన్యాలు వంటివి డైట్ లో ఉండాలి. షుగర్, ఉప్పు ఉన్న ఫుడ్ బాగా తగ్గించాలి. ఇలా చేస్తే హార్ట్ ఎటాక్, హార్ట్ స్ట్రోక్, ఆథిరోస్క్లెరోసిస్ వంటి జబ్బులు రాకుండా జాగ్రత్తపడొచ్చు.

ఏం చేయాలంటే

నడుస్తున్నప్పుడు ఛాతిలో నొప్పి అనిపించినా. తిన్న తర్వాత కడుపులో మంటగా ఉన్నా, అసిడిటీ సమస్య ఉన్నా నిర్లక్ష్యం చేయొద్దు. ముప్పై ఐదేళ్లు దాటాక బిపి, షుగర్ టెస్టులు చేయించుకోవాలి. ఇసిజి (ఎలక్ట్రోకార్డియో గ్రామ్) తీయించుకుని కార్డియాలజిస్ట్ ని కలవాలి. ఒకవేళ అంతా నార్మల్ గా ఉంటే రెండు మూడేళ్ల తర్వాత మళ్లీ బిపి, షుగర్ చెక్ చేసుకుంటే మరీ మంచిది.

**గుండెని ఆరోగ్యంగా ఉంచే తిండి**

గుండె హెల్దీగా ఉండాలంటే జంక్ ఫుడ్, చిప్స్, స్ట్రీట్ ఫుడ్ వంటివి బాగా తగ్గించాలి. పిల్లలకి చిన్నప్పటి నుంచే మనసు పెట్టి తినడం (మైండ్ ఫుల్ ఈటింగ్) అలవాటు చేయాలి. పప్పులు, పొట్టుతో ఉన్న గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయలు, పండ్లు ఉన్న బ్యాలెన్స్ డ్ డైట్ ఫాలో అవ్వాలి. కూరగాయల్లో దొరికే ప్రొటీన్స్ గుండెకి ఎంతో మంచివి. రక్త సరఫరాలో ఇబ్బంది రాకుండా ఉండాలంటే ఫైబర్ ఎక్కువగా లభించే ఓట్స్, ఆపిల్, దానిమ్మ. రాజ్మా, చోకె శెనగలు తినాలి. ఇవి తింటే ఎల్ డిఎల్ (లో– డెన్సిటీ లిపోప్రొటీన్) అనే చెడు కొలెస్ట్రాల్ పెరగదు. బీపీ రాకుండా జాగ్రత్త పడొచ్చు. యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్స్, విటమిన్– ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్
ఉన్న ఫుడ్ తో గుండె జబ్బుల ముప్పు తప్పుతుంది. వంటల్లో ఆయిల్ తక్కువ వేయాలి. అది కూడా లైట్ వెయిట్, తక్కువ ప్రాసెస్డ్ చేసిన వంట నూనె మాత్రమే వాడాలి. సన్ ఫ్లవర్, మస్టర్డ్, కనోలా, రైస్ బ్రాన్ వంటి ఆయిల్స్ లో గుండెని హెల్దీగా ఉంచే పోషకాలు ఉంటాయి. అందుకని ఇటువంటి నూనెలు వాడటం బెటర్.

**నాన్ వెజ్ తగ్గించాలి**

రెడ్ మీట్ బదులు గుడ్లు, చేపలు (సాల్మన్, ట్యూనా), పీతలు ఎక్కువ తినాలి. బాదం, వాల్ నట్స్, గుమ్మడి గింజలు, అవిసి గింజలు వంటివి కూడా హార్ట్ ని హెల్దీగా ఉంచుతాయి. బ్రెడ్, రోటీతో జామ్ తినే అలవాటు ఉంటే దానికి బదులు పీనట్ బటర్, మొలకెత్తిన గింజలు
తినాలి. నీళ్లు సరిపోను తాగాలి. పండ్ల రసం లేదా మజ్జిగ.. తాగినా ఓకే. షుగర్ కంట్రోల్లో ఉంచుకోవాలి. రాత్రిపూట కొంచమే తినాలి. డిన్నర్ చేసిన రెండు గంటల తరువాత నిద్రపోవాలి.

# వైట్ రైస్‌కు గుడ్ బై! మీ బరువు, షుగర్ లెవల్స్ తగ్గించి, ఆరోగ్యాన్నిచ్చే ఈ బియ్యాన్ని ట్రై చేయండి!




ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఎక్కువగా వాడే పారా బాయిల్డ్ బియ్యం ఇప్పుడు మన దగ్గర కూడా పండిస్తున్నారు చాలామంది రైతులు. ఆ బియ్యంతో ఆరోగ్యం సొంతం అవుతుందని అంటున్నారు ఎక్స్పర్ట్స్. బియ్యం ఎన్నో రకాలు వాటిలో పారా బాయిల్డ్ బియ్యం ఒకటి. పారా బాయిల్డ్ అంటే ఉడికించిన బియ్యం. వండడానికి ముందే స్టీమ్ చేసి ఆరబెట్టినవి. వీటిని ఆఫ్రికా దేశాల్లో ఎక్కువ వాడతారు. బియ్యం నానబెట్టి, స్టీమ్ చేసి, మళ్లీ ఆరబెడతారు. దీంతో తేమ పోయి పోషకాలు పెరుగుతాయి. దానివల్ల బియ్యం కాస్త రంగు కూడా మారుతుంది.

ఇది తెల్ల అన్నం కంటే మెత్తగా ఉంటుంది. కానీ ఎక్కువ అంటుకోదు. పారా బాయిల్డ్ రైస్ హెల్త్ కి కూడా ఎంతో ఉపయోగం.రెగ్యులర్ బియ్యంతో పోలిస్తే పారా బాయిల్డ్ అన్నంలో తక్కువ కేలరీలు ఉంటాయి. ఎక్కువ ఫైబర్, ప్రొటీన్లు ఉంటాయి.
అర కిలో పారా బాయిల్డ్ బియ్యంలో 776 కేలరీల శక్తి ఉంటుంది. 2 గ్రాముల ఫ్యాట్, 164 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 4 గ్రాముల ఫైబర్, 20 గ్రాములు ప్రొటీన్లు ఉంటాయి.
పారా బాయిల్డ్ రైస్ లోని పిండి పదార్థాలు ఒక ప్రిబయోటిక్ గా పనిచేస్తాయి. పేగుల్లో హెల్దీ బ్యాక్టీరియాను పెంచుతాయి. అలాగే డైజెస్టింగ్ సిస్టమ్ లో సూక్ష్మజీవులను బ్యాలెన్స్ చేస్తుంది ఈ బియ్యం. ఫిజికల్ హెల్త్ నుంచి మెంటల్ హెల్త్ వరకు ఈ బియ్యం ప్రభావాన్ని చూపుతుంది.

**డయాబెటిస్ సమస్యలకు**

తెలుపు బియ్యం, బ్రౌన్ రైస్ రెండిటితో పోలిస్తే, పారా బాయిల్డ్ రైస్ రక్తంలో షుగర్ లెవల్స్ ని తక్కువ ఎఫెక్ట్ చూపిస్తాయి. షుగర్ ఉన్న వాళ్లకి ఈ రైస్ మంచిదంటున్నారు. ఈ బియ్యాన్ని తక్కువ టెంపరేచర్లో ఉంచినా లేదా వండిన అన్నాన్ని ఫ్రిజ్లో పెట్టి తర్వాత తిన్నా బాగుంటుంది. పైగా షుగర్ లెవల్స్ ని ఈ చల్లన్నం తగ్గిస్తుంది.

# గంటలోనే 5 లక్షల కోట్ల ఆవిరి.. మార్కెట్ల పతనం వెనుక అసలు కథ ఇదే!

దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఒక్కసారిగా తీవ్ర అమ్మకాల తుఫాన్ విరుచుకుపడింది. ట్రేడింగ్ ప్రారంభమైన కేవలం మొదటి గంటలోనే బెంచ్‌మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీలు దారుణంగా పతనమయ్యాయి. ఈ హఠాత్ పరిణామంతో బిఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ క్షణాల్లో కరిగిపోయి, ఇన్వెస్టర్లు దాదాపు ?5 లక్షల కోట్ల భారీ సంపదను కోల్పోయారు. సాధారణంగా మార్కెట్లలో వచ్చే క్రమబద్ధమైన ఒడిదుడుకులు కాకుండా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించిన పలు ప్రతికూల అంశాలు ఒకేసారి తీవ్ర ప్రభావం చూపడంతో మార్కెట్లో తీవ్రమైన నెగెటివ్ సెంటిమెంట్ నెలకొంది.ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు ఏకంగా 107 డాలర్లకు చేరుకోవడం భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచుతోంది. భారత్ తన చమురు అవసరాలలో 80 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతుంది. అందువల్ల క్రూడాయిల్ ధరల పెరుగుదల వల్ల దేశ దిగుమతి బిల్లు భారం పెరిగి.. ద్రవ్యోల్బణం తీవ్రమవ్వడంతో పాటు రూపాయి విలువ కూడా మరింత బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ పరిణామాలు ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించాయి.
మరోవైపు యుఎస్ ట్రెజరీ బాండ్ యీల్డ్స్ అనూహ్యంగా పెరగడం వల్ల అమెరికా మార్కెట్లలో సురక్షితమైన రాబడులు లభిస్తున్నాయి. దీని ప్రభావంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారతీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వేగంగా వెనక్కి తీసుకుని.. సురక్షితమైన యుఎస్ బాండ్లలోకి తరలిస్తున్నారు. విదేశీ నిధుల విక్రయాలు మార్కెట్ పతనాన్ని మరింత వేగవంతం చేశాయి.



దీనికి తోడు సూచీలలో అత్యధిక వెయిటేజీ కలిగిన బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల షేర్లలో విపరీతమైన అమ్మకాల ఒత్తిడి వ్యక్తమైంది. ప్రధాన బ్యాంకింగ్ స్టాక్స్ తీవ్రంగా పడిపోవడంతో సూచీలు వేగంగా కిందికి దిగజారాయి. ప్రస్తుతం నిఫ్టీ దాదాపు 316 పాయింట్లు కోల్పోయి 22,824 స్థాయి వద్ద కొట్టుమిట్టాడుతుండగా.. సెన్సెక్స్ 1,027 పాయింట్లు నష్టపోయి 72,868 మార్క్ వద్ద ట్రేడవుతోంది. ఇన్వెస్టర్లు తమ రిస్క్‌ను తగ్గించుకునే క్రమంలో లాభాల్లో ఉన్న నాణ్యమైన షేర్లను సైతం విక్రయించి నగదుగా మార్చుకుంటున్నారు.
సమగ్రంగా పరిశీలిస్తే ఇది కేవలం ఒకటి రెండు కంపెనీలు లేదా నిర్దిష్ట రంగానికి పరిమితమైన పతనం కాదు. క్రూడాయిల్ మంటలు, అమెరికా బాండ్ యీల్డ్స్ పెరుగుదల, విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణ, బ్యాంకింగ్ షేర్ల క్షీణత మరియు అంతర్జాతీయ అనిశ్చితులు ఒకేసారి దాడి చేయడం వల్ల రూపుదిద్దుకున్న తీవ్ర పతనం ఇది. రాబోయే సెషన్లలో కూడా ఈ అంతర్జాతీయ పరిణామాలే భారత మార్కెట్ల దిశానిర్దేశాన్ని చేయనున్నాయి.

## సోషల్ మీడియా నుంచి ఉద్యమాల దాకా.. కొత్త తరం ప్రొటెస్ట్ ట్రెండ్



కాలం మారుతున్న కొద్దీ సమాజంలో నిరసన తెలిపే పద్ధతులు కూడా పూర్తిగా మారిపోతున్నాయి. ఒకప్పుడు పెద్దలు మాత్రమే చేసే పోరాటాలు ఇప్పుడు సరికొత్త రూపాలు సంతరించుకుంటున్నాయి. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమ హక్కుల కోసం గళం విప్పుతున్నారు. జెన్‌జీ బాటలోనే నడుస్తూ నేటి తరం కూడా తమ ఆలోచనా విధానంలో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తున్న ఈ సరికొత్త ట్రెండ్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**జెన్‌జీ నుంచి స్ఫూర్తి పొందుతున్న కొత్త తరం:**

సోషల్ మీడియా యుగంలో పెరుగుతున్న యువత ఏ చిన్న అన్యాయం జరిగినా డిజిటల్ వేదికగా గళం విప్పుతోంది, ప్రశ్నిస్తోంది. ఇప్పుడు అదే దారిలో తర్వాతి తరం కూడా చురుగ్గా అడుగులు వేస్తోంది. ఇక కేవలం సాంకేతికతకు, వర్చువల్ ప్రపంచానికే పరిమితం అనుకున్న ఈ వర్గం, సమాజంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుంటోంది. నేటి తరంలో వస్తున్న ఈ సానుకూల మార్పు సమాజంలో పెద్ద చర్చకు దారితీస్తోంది.

**సమస్యల పరిష్కారం కోసం సాహసోపేత అడుగులు:**

తమకు ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన కరువైనప్పుడు, ఎవరి సహాయం కోసం ఎదురుచూడకుండా తామే స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ఇక సమస్య ఏదైనా సరే దానిని ఎదుర్కొనే ధైర్యం, నిలదీసే స్వభావం నేటి యువతలో స్పష్టంగా కనిపిస్తోంది. ఏది తప్పో, ఏది ఒప్పో బేరీజు వేసుకునే చైతన్యం ఈ తరంలో వేగంగా పెరుగుతోంది.

**ప్రశ్నించే తత్వం వారసత్వంగా మారుతోందా?:**

గతంలో ప్రతి విషయాన్ని నిశ్శబ్దంగా భరించే ధోరణి ఉండేది. కానీ నేడు సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకునే జిజ్ఞాస, తమ హక్కుల కోసం ఎక్కడ గొంతుక విప్పాలో అనే అవగాహన చిన్న వయసు నుంచే బలపడుతోంది. ఒక తరపు నిరసన ధోరణులు, ప్రశ్నించే గుణం తర్వాతి తరానికి ఎలా వారసత్వంగా మారుతున్నాయో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. అన్యాయాన్ని ఎదిరించి నిలబడే ఈ కొత్త తరం ఆలోచనలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.

**వ్యవస్థలో మారాల్సిన బాధ్యతలు:**

సమస్యల పట్ల యువత స్వయంగా గళం విప్పుతున్న తీరు మన వ్యవస్థల పనితీరుకు అద్దం పడుతోంది. ఎవరి బాధ్యత వారు సరిగా నిర్వర్తించినప్పుడే ఇలాంటి పరిస్థితులు తలెత్తవు. కానీ ఎప్పుడైతే నిర్లక్ష్యం పెరుగుతుందో, అప్పుడే ప్రశ్నించే గొంతులు మరింత గట్టిగా వినిపిస్తాయి. ఇక ఈ చైతన్యం కేవలం ఒక వర్గానికి పరిమితం కాకుండా సమాజంలోని ప్రతీ రంగానికి విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**భవిష్యత్ తరాల సాహస నినాదం:**

సమస్య చిన్నదైనా, పెద్దదైనా అన్యాయాన్ని ఎదిరించి నిలబడే గుణం నేటి తరంలో బలంగా వేళ్లూనుకుంటోంది. జెన్‌జీ బాటలో నడుస్తూ అందరూ తమ గళాన్ని వినిపిస్తూ ఒక బలమైన సందేశాన్ని ఇస్తున్నారు. హక్కుల సాధన కోసం రాజీపడని ఈ సాహస ధోరణి ప్రతి ఒక్కరికీ ఒక పాఠం. ఇక భవిష్యత్ సమాజాన్ని సరైన మార్గంలో నడిపించే నాయకత్వ లక్షణాలు నేటి తరంలోనే రూపుదిద్దుకుంటున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

## సోషల్ మీడియాలో రియల్ ఎస్టేట్ ప్రకటనలు.. అందరూ చేసే అతిపెద్ద తప్పు ఇదే

రియల్ ఎస్టేట్ రంగంలో సొంత ఇల్లు లేదా ప్లాట్ కొనుగోలు చేసి మంచి రాబడి పొందాలని ఆశపడే వారిని లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో కొత్త రకం మోసాలు వెలుగుచూస్తున్నాయి. తక్కువ ధరకే విలాసవంతమైన విల్లాలు, అపార్ట్‌మెంట్లు, డిజిటల్ లేఅవుట్లు అందిస్తామంటూ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వేదికలుగా ఊరిస్తున్న ఆకర్షణీయమైన ప్రకటనల పట్ల పెట్టుబడిదారులు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.సామాజిక మాధ్యమాల్లో రంగురంగుల బ్రోచర్లు, అధునాతన గ్రాఫిక్ వీడియోలు చూపిస్తూ నిరుద్యోగులను, మధ్యతరగతి ప్రజలను సులభంగా ఆకర్షిస్తున్నారు. “పరిమిత కాల ఆఫర్”, “తొలుత బుక్ చేసుకున్న కొద్దిమందికే ఈ ప్రత్యేక ధర” అంటూ కొనుగోలుదారులపై మానసిక ఒత్తిడి పెంచి అత్యవసరంగా అడ్వాన్స్ మొత్తాలను వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రాజెక్టులకు సంబంధించి ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు రాకముందే ‘ప్రీ–లాంచ్’ లేదా ‘ప్రీ–సేల్స్’ పేరుతో కోట్ల రూపాయల నిధులను సేకరిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మార్కెట్ ధర కంటే చాలా తక్కువకే భూమి లభిస్తుందనే ఆశతో కనీస వివరాలు సరిచూసుకోకుండా డబ్బులు చెల్లించి.. ఆ తర్వాత ప్రాజెక్టులు ప్రారంభం కాక అనేకమంది ఆర్థికంగా దెబ్బతింటున్నారు.అసలు సమస్య ప్రాజెక్టుకు అవసరమైన చట్టబద్ధమైన అనుమతులు, నిబంధనలు పూర్తయ్యాయా లేదా అన్నది పరిశీలించకుండానే వ్యాపారులను నమ్మడంలో మొదలవుతోంది. హెచ్‌ఎమ్‌డీఏ, డిటిసిపి వంటి స్థానిక ప్రణాళికా సంస్థల లేఅవుట్ అనుమతులు లేకపోవడం, రియల్ ఎస్టేట్ నియంత్రణ ప్రాధికార సంస్థ (రెరా) రిజిస్ట్రేషన్ లేకుండానే అమ్మకాలు సాగించడం ప్రధాన ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. దీనికి తోడు సోషల్ మీడియా ప్రకటనల్లో, వీడియోల్లో చూపించిన ప్రదేశానికి, వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి మధ్య భారీ వ్యత్యాసాలు ఉండే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో యాజమాన్య హక్కులు సరిగ్గా లేని వివాదాస్పద భూములను చూపిస్తూ అడ్వాన్సులు తీసుకుని మాయమవుతున్న ఘటనలు కూడా నమోదవుతున్నాయి.
ఈ తరహా అక్రమ రియల్ ఎస్టేట్ ప్రచారాలపై అధికారులు ఇప్పుడు ప్రత్యేక దృష్టి సారించారు. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అనుమానాస్పద ప్రాజెక్టుల ప్రకటనలను పర్యవేక్షిస్తూ వాటికి సంబంధించిన అనుమతులు, భూ పత్రాలు, రెరా రిజిస్ట్రేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించే ప్రక్రియను వేగవంతం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు గుప్పించే సంస్థలు, వ్యక్తులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.
ఈ నేపథ్యంలో కొనుగోలుదారులు కూడా పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు. సోషల్ మీడియాలో కనిపించే ప్రకటనలు, ప్రచార వీడియోలను మాత్రమే ప్రామాణికంగా తీసుకుని పెట్టుబడి నిర్ణయాలు తీసుకోకూడదు. ఏదైనా ప్రాజెక్టులో డబ్బులు పెట్టే ముందు సంబంధిత రాష్ట్ర రెరా అధికారిక పోర్టల్‌లో ఆ ప్రాజెక్టు రిజిస్ట్రేషన్ వివరాలు ఉన్నాయో లేదో స్వయంగా తనిఖీ చేసుకోవాలి. భూమికి సంబంధించిన యాజమాన్య హక్కుల పత్రాలు , లింక్ డాక్యుమెంట్లు, లేఅవుట్ అనుమతి పత్రాలను నిపుణులైన లీగల్ అడ్వైజర్లతో ధృవీకరించుకోవడమే కాకుండా.. స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి స్థలాన్ని పరిశీలించిన తర్వాతే ఆర్థిక లావాదేవీలు జరపడం సురక్షితం. తక్కువ ధర అనే ఆకర్షణ కంటే చట్టబద్ధమైన అనుమతులు, పెట్టుబడి భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం శ్రేయస్కరం.



# కణితులు లేని క్యాన్సర్లు

## ఇది రక్త క్యాన్సర్ అవగాహన మాసం

క్యాన్సర్ అనగానే కణితులు గుర్తుకొస్తుంటాయి. కానీ రక్తక్యాన్సర్లు భిన్నం. వీటిల్లో కణితులేమీ ఉండవు. పైగా తొలిదశలో రోజువారీ నిస్సత్తువ, జలుబు మాదిరి లక్షణాలు ఉండటం వల్ల పోల్చుకోవటం కష్టమవుతుంది. అందుకే వీలైనంత ముందుగా గుర్తించేలా అవగాహన కలిగుండటం మంచిది.

మన రక్తంలో చాలారకాల కణాలుంటాయి. ముఖ్యంగా చెప్పుకోవాల్సినవి ఎర్ర కణాలు, తెల్ల కణాలు, ప్లేట్‌లెట్లు. వీటిల్లో వేటి నుంచైనా క్యాన్సర్లు పుట్టుకురావచ్చు. ప్రధానమైనవి ఇవీ..

1. లుకీమియా: రక్తం ఏర్పడటంలో పాలు పంచుకునే ఎముకమజ్జలో మొదలయ్యే రకం. ఇందులో అసహజ తెల్లరక్త కణాలు విపరీతంగా పుట్టుకొస్తాయి. దీంతో ఇన్‌ఫెక్షన్లతో పోరాడే శక్తి సన్నగిల్లుతుంది. ఆరోగ్యకరమైన ఎర్ర కణాలు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పడిపోతుంది. లుకీమియాలో అక్యూట్/క్రానిక్ లింఫోసైటిక్, అక్యూట్/క్రానిక్ మైలాయిడ్.. ఇలా చాలారకాలు ఉన్నాయి. ఆయా రకాలను బట్టి నిస్సత్తువ, తరచూ ఇన్‌ఫెక్షన్లు, జ్వరం, తేలికగా చర్మం కంది పోవటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.

2. లింఫోమా: ఇది రోగనిరోధక వ్యవస్థలో భాగమైన లింఫోసైట్లు అనే ఒకరకం తెల్ల రక్తకణాల్లో తలెత్తే క్యాన్సర్. ఇందులో ప్రధానంగా హాడ్జ్‌కిన్, నాన్ హాడ్జ్‌కిన్ అని రెండు రకాలున్నాయి. లింఫ్ గ్రంథులు ఉబ్బటం, విడవకుండా లేదా అకారణంగా జ్వరం, రాత్రిపూట చెమటలు, అకారణంగా బరువు తగ్గటం, అదేపనిగా నిస్సత్తువ, చర్మం దురద లేదా మార్పులు, ఆయా భాగాల్లో అకారణంగా నొప్పి పుట్టటం వంటి లక్షణాలు తలెత్తుతుంటాయి. అలాగని ఇవి కచ్చితంగా లింఫోమా సంకేతాలే అని చెప్పటానికి లేదు. ఎందుకంటే ఇలాంటి లక్షణాలు ఇతరత్రా జబ్బుల్లోనూ కనిపిస్తుంటాయి. అయితే లక్షణాలు విడవకుండా వేధిస్తుంటే మాత్రం డాక్టర్‌ను సంప్రదించి, పరీక్షించుకోవటం ముఖ్యం.

3. మైలోమా: రక్తంలోని ప్లాస్మా కణాలు ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవటానికి తోడ్పడే యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంటాయి. వీటిల్లో వచ్చేదే మైలోమా. అసహజ ప్లాస్మా కణాలు ఎముకమజ్జలో పోగుపడి ఆరోగ్యకరమైన రక్తం ఉత్పత్తినీ ప్రభావితం చేస్తాయి. ఇవి ఎముకలనూ దెబ్బతీయొచ్చు. కిడ్నీల వంటి ఇతరత్రా అవయవాల మీదా ప్రభావం చూపొచ్చు. ఎముక నొప్పి.. ముఖ్యంగా వీపు లేదా పక్కటెముకల్లో నొప్పి, తరచూ ఇన్‌ఫెక్షన్లు, అదేపనిగా అలసట, తేలికగా చర్మం కందటం లేదా రక్తస్రావం, బలహీనత, ఆయాసం, తేలికగా ఎముకలు విరగటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. అయితే చాలామందికి తొలిదశలో పెద్దగా లక్షణాలేమీ ఉండకపోవచ్చు. కొన్నిసార్లు ఇతరత్రా జబ్బుల కోసం పరీక్షలు చేసేటప్పుడూ మైలోమా బయటపడుతుంటుంది.

# జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

**1. పరిశుభ్రత**

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

**2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి**

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

**3. హైడ్రేటెడ్ గా ఉండండి**

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

**4. బాగా నిద్రపోండి**

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

**5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి**

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి**

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

**7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి**

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

**8. నివారణ కంటే నివారణ ఉత్తమం**

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

## 200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య

## 650 మిలియన్ల మంది ఊబకాయులే!

## హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో



ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందించింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయులను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి.

అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.

# సచిన్‌తో పోలిక నాకొద్దు.. ఆయన ఒక లెజెండ్: కోహ్లీ

- వెస్టిండీస్‌పై సెంచరీతో చెలరేగిన విరాట్ కోహ్లీ
- క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రెండు రికార్డులు బద్దలు
- వన్డేల్లో అత్యంత వేగంగా 15వేల పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా కోహ్లీ ఘనత
- భారత్ గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కొత్త చరిత్ర
- సచిన్‌తో పోలికపై స్పందన.. అతడి స్థానం ఎప్పటికీ ప్రత్యేకం అన్న విరాట్



టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ తన పరుగుల దాహాన్ని కొనసాగిస్తున్నాడు. వెస్టిండీస్‌తో నిన్న తిరువనంతపురంలో జరిగిన మొదటి వన్డేలో అద్భుత శతకంతో చెలరేగిన కోహ్లీ, భారత జట్టుకు ఘన విజయాన్ని అందించడమే కాకుండా.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రెండు ప్రధాన రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ కేవలం 88 బంతుల్లోనే 139 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో భాగంగా కోహ్లీ వన్డే క్రికెట్‌లో 15,000 పరుగుల మైలురాయిని అందుకున్న రెండో బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇంతకుముందు సచిన్ మాత్రమే ఈ ఘనత సాధించాడు. అయితే, కోహ్లీ కేవలం 303 ఇన్నింగ్స్‌లలోనే ఈ మార్కును చేరగా, సచిన్‌కు దీనికోసం 377 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి. అంటే.. సచిన్ కంటే 74 ఇన్నింగ్స్‌లు తక్కువ ఆడి ఈ రికార్డును కోహ్లీ సొంతం చేసుకోవడం విశేషం. ఇదే మ్యాచ్‌లో కోహ్లీ మరో అరుదైన రికార్డును కూడా అధిగమించాడు. భారత గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సచిన్ (6,976) పేరిట ఉన్న రికార్డును కోహ్లీ బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్‌తో కోహ్లీ స్వదేశంలో 7,006 పరుగులు పూర్తి చేసి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇది కోహ్లీకి వన్డేల్లో 55వ సెంచరీ కాగా, లిస్ట్-ఏ క్రికెట్‌లో 60వ శతకం. ఈ క్రమంలో లిస్ట్-ఏ సెంచరీల విషయంలోనూ సచిన్ రికార్డును సమం చేశాడు. మ్యాచ్ అనంతరం తన రికార్డులు, సచిన్‌తో పోలికలపై కోహ్లీ వినమ్రంగా స్పందించాడు. "నాకు సచిన్ పాజీ ఎప్పటికీ సచిన్ పాజీనే. అతను తన కాలంలో ఆటలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడు. అది సంఖ్యలు, పోలికలకు అతీతమైన విషయం. ప్రజలపై అతను చూపిన ప్రభావం ఎప్పటికీ నిలిచిపోతుంది" అని వ్యాఖ్యానించాడు.

# ఆసియా క్రీడలు: వర్షంతో మ్యాచ్ రద్దు.. నేరుగా సెమీస్‌కు టీమిండియా

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా క్రీడల్లో భారత్, ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన రెండో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానంలో ఉన్న టీమిండియా నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధించింది. కరోగి స్పోర్ట్స్ పార్క్‌లో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ఉదయం 5:30 గంటలకు జరగాల్సిన పాకిస్థాన్-హాంకాంగ్ తొలి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కూడా ఇదే కారణంతో రద్దయింది. ఆ మ్యాచ్‌లోనూ అధిక ర్యాంకింగ్ ఆధారంగా పాకిస్థాన్ సెమీస్‌కు చేరుకుంది. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్ 1 స్థానంలో ఉండగా.. ఆఫ్ఘనిస్థాన్ 10వ స్థానంలో ఉంది. మరోవైపు పాకిస్థాన్ 6వ ర్యాంకులో, హాంకాంగ్ 24వ ర్యాంకులో కొనసాగుతున్నాయి. ఈ నిబంధనల ప్రకారమే భారత్, పాక్ జట్లు ముందంజ వేశాయి. సెమీఫైనల్లో శ్రీలంక, నేపాల్ మధ్య జరిగే మూడో క్వార్టర్ ఫైనల్ విజేతతో భారత్ తలపడుతుంది. మరో సెమీస్‌లో బంగ్లాదేశ్, మలేషియా మధ్య జరిగే నాలుగో క్వార్టర్ ఫైనల్ విజేతతో పాకిస్థాన్ పోటీ పడుతుంది. మిగిలిన క్వార్టర్ ఫైనల్స్ మంగళవారం, సెమీఫైనల్స్ గురువారం జరగనున్నాయి.



# భారత జట్టులో నో ఛాన్స్.. రెస్టాఫ్ ఇండియా కెప్టెన్ రిషబ్.. శ్రీనగర్ ఫ్లైట్ ఎక్కిన పంత్ మావా!

**హైదరాబాద్ పెన్ పవర్:** రాబోయే ఇరానీ కప్ 2026-27 కోసం రెస్టాఫ్ ఇండియా కెప్టెన్ రిషబ్ పంత్ ఈరోజు (సోమవారం, సెప్టెంబర్ 28) న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి శ్రీనగర్‌కు బయలుదేరారు. రంజీ ట్రోఫీ ఛాంపియన్స్ గా నిలిచిన జమ్ము అండ్ కశ్మీర్‌తో జరగనున్న ఐదు రోజుల ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లో రెస్టాఫ్ ఇండియా జట్టుకు పంత్ నాయకత్వం వహించనున్నారు. ఈ మ్యాచ్ అక్టోబర్ 1 (గురువారం) నుంచి ప్రారంభంకానుంది. భారత జట్టు త్వరలో ఆడబోయే న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్‌కు సన్నద్ధమవుతున్న తరుణంలో, ఈ ఐదు రోజుల మ్యాచ్ రిషబ్ పంత్‌కు రెడ్-బాల్ క్రికెట్‌లో తగినంత రిథమ్, మ్యాచ్ ప్రాక్టీస్‌ను అందించనుంది.



**జమ్ము అండ్ కశ్మీర్ తొలి ప్రదర్శన:**

ఈ ప్రతిష్టాత్మక దేశీయ ఫస్ట్-క్లాస్ టోర్నమెంట్‌లో జమ్ము అండ్ కశ్మీర్ జట్టు అడుగుపెట్టడం ఇదే మొదటిసారి కావడం విశేషం. కాగా తొలిసారి ఆడబోతున్న ఇరానీ కప్ 2026-27ని సొంతం చేసుకోవాలని జమ్ము టీమ్ ప్లాన్ చేస్తుండగా.. పంత్ తనదైన వ్యూహాలతో బరిలోకి దిగబోతున్నాడు. మరోవైపు, భారత క్రికెట్ నియంత్రణ మండలి ( సెప్టెంబర్ 16 నాడు 15 మంది సభ్యులతో కూడిన రెస్టాఫ్ ఇండియా జట్టును ప్రకటించింది. వెన్నునొప్పి గాయం నుంచి కోలుకుంటున్న ఆకాశ్ దీప్ ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి జట్టులో చోటు దక్కించుకున్నారు.

**ఇరానీ కప్ 2026 మ్యాచ్ వివరాలు:**

మ్యాచ్: జమ్ము & కశ్మీర్ ఒం రెస్టాఫ్ ఇండియా, ఇరానీ కప్ 2026-27.

తేదీ: గురువారం, అక్టోబర్ 1 నుండి సోమవారం, అక్టోబర్ 5, 2026 వరకు.

వేదిక: శ్రీనగర్, జమ్ము & కశ్మీర్.

ఎడిషన్: 63వది.

రెస్టాఫ్ ఇండియా కెప్టెన్: రిషబ్ పంత్.

రెస్టాఫ్ ఇండియా వైస్ కెప్టెన్: సర్ఫరాజ్ ఖాన్.

జమ్ము & కశ్మీర్ కెప్టెన్: పరాస్ డోగ్రా.

**రెస్టాఫ్ ఇండియా జట్టు:**

రిషబ్ పంత్ (కెప్టెన్‌లి/వికెట్ కీపర్), సనత్ సాంగ్వాన్, శిఖర్ మోహన్, సుదీప్ ఘరామి, సర్ఫరాజ్ ఖాన్ (వైస్ కెప్టెన్), స్మరన్ రవిచంద్రన్, మానవ్ సుతార్, శరన్ష్ జైన్, ఆకాష్ దీప్‌లి, ముఖేష్ కుమార్, ముఖేష్ చౌదరి, ఆర్యన్ జుయల్ (ఔఖ), ఆర్యన్ పాండే, అనుకుల్ రాయ్, ఆయుష్ దోసెజా

# నెట్ వర్త్ లిస్ట్ లో లేకుంటే ఏంటి?.. మంచి మనసుతోనే..



రెబల్ స్టార్ ప్రభాస్ పేరు పెద్ద పెద్ద నెట్ వర్త్ లిస్టుల్లో కనిపించకపోవచ్చు. ఆయన సంపాదన ఎంత అనేది కూడా బయట ప్రపంచానికి పూర్తిగా తెలియకపోవచ్చు. కానీ మంచి పనులు చేసే విషయంలో మాత్రం ప్రభాస్ ఎప్పుడూ ముందే ఉంటారు. సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని అవసరంలో ఉన్నవారికి అందిస్తూ తన మంచి మనసును చాటుకుంటున్నారు.

సినిమాల పరంగా ప్రభాస్ రేంజ్ ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాహుబలి తర్వాత ఆయన రేంజ్ పూర్తిగా మారిపోయింది. వరుసగా పాన్ ఇండియా సినిమాలు చేస్తూ దేశవ్యాప్తంగా భారీ మార్కెట్ ను సొంతం చేసుకున్నారు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారనే వార్తలు కూడా చాలాకాలంగా వినిపిస్తున్నాయి. అయితే ఒక నటుడి రెమ్యూనరేషన్, నెట్ వర్త్ రెండూ ఒకటి కాదు. సినిమాల ద్వారా వచ్చిన డబ్బులో టాక్సులు, ఖర్చులు, పెట్టుబడులు, కుటుంబ బాధ్యతలు ఇలా ఎన్నో ఉంటాయి. అందుకే బయట కనిపించే లెక్కలతో ఒక స్టార్ అసలు సంపదను అంచనా వేయడం అంత ఈజీ కాదు. ప్రభాస్ విషయంలో మరో విషయం ఎక్కువగా కనిపిస్తుంది. ఆయన చేసే సేవా కార్యక్రమాలు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు భారీ మొత్తాల్లో విరాళాలు అందించారు. తెలుగు రాష్ట్రాల్లో వరదల సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ కు సాయం చేశారు. కేరళలో వయనాడ్ విపత్తు సమయంలో కూడా బాధితుల కోసం విరాళం ఇచ్చారు. కరోనా సమయంలోనూ ప్రభాస్ భారీ మొత్తంలో ఆర్థిక సాయం చేశారు. కేంద్రంతో పాటు తెలుగు రాష్ట్రాల సహాయ నిధులకు విరాళాలు అందించారు. ఆ సమయంలో సినిమా కార్మికులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా అండగా నిలిచారు. కరోనా క్రైసిస్ ఛారిటీకి సాయం చేశారు. సినిమా రంగానికి మాత్రమే కాకుండా పర్సనల్ గా కూడా అవసరంలో ఉన్నవారికి ప్రభాస్ సాయం చేసిన సందర్భాలు ఉన్నాయి. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేసినట్లు పలు సందర్భాల్లో వార్తలు వచ్చాయి. పర్యావరణం విషయంలో కూడా ప్రభాస్ తన వంతు బాధ్యత తీసుకున్నారు. హైదరాబాద్ సమీపంలోని కాజిపల్లి అర్బన్ ఫారెస్ట్ ప్రాంతాన్ని దత్తత తీసుకుని దాని అభివృద్ధికి కోపరేట్ చేశారు. పచ్చదనం పెంచే కార్యక్రమాల్లోనూ భాగమయ్యారు. ప్రభాస్ చేసే ప్రతి సాయం పెద్దగా ప్రచారంలోకి రావాలని ఆయన కోరుకోరనే పేరుంది. కొన్ని సందర్భాల్లో ఆయన చేసిన సహాయం బయటకు వచ్చిన తర్వాతే అభిమానులకు విషయం తెలుస్తుంది. అందుకే ప్రభాస్ అభిమానులు ఆయనను స్క్రీన్ పై మాత్రమే కాదు.. నిజ జీవితంలో కూడా బాహుబలిగా చూస్తుంటారు. నెట్ వర్త్ లిస్టులో పేరు ఉందా లేదా అనేది పక్కన పెడితే.. సంపాదనలో కొంత భాగాన్ని అవసరంలో ఉన్నవారికి ఇవ్వడం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం కూడా ఒక వ్యక్తి వాల్యూను చూపిస్తుంది. అందుకే నెట్ వర్త్ లిస్టుల్లో పేరు లేకపోయినా.. మంచి పనులతో మాత్రం ప్రభాస్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.





Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965